
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | ఆదివారం 27 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 84/ పేజీలు : 8 / వెల : రూ.5/-

ఉగ్రమూకల దుర్మార్గాలు..

## మద్యం కుంభకోణం కేసులో సజ్జల శ్రీధర్‌రెడ్డికి రిమాండ్

- సిట్ అధికారులు ఆయన్ను విజయవాడ జిల్లా జైలుకు తరలింపు
- సజ్జల శ్రీధర్‌రెడ్డి మద్యం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో కీలక నిందితుడు
- 2019లో వైకాపా అధికారం చేపట్టాక నూతన మద్యం విధానం ముసుగులో
- నెలనెలా రూ.50-60 కోట్ల మేర ముడుపులు



**అమరావతి:** మద్యం కుంభకోణం కేసులో సజ్జల శ్రీధర్‌రెడ్డికి మే 6 వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. సిట్ అధికారులు ఆయన్ను విజయవాడ జిల్లా జైలుకు తరలించనున్నారు. ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డి మద్యం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో కీలక నిందితుడిగా ఉన్నాడు. కేసులో ఏ6గా ఉన్న ఆయన్ను సిట్ అధికారులు శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో అరెస్టు చేశారు. శనివారం విజయవాడకు తీసుకొచ్చి ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు. 2019లో వైకాపా అధికారం చేపట్టాక నూతన మద్యం విధానం ముసుగులో నెలనెలా రూ.50-60 కోట్ల మేర ముడుపులు ఎలా కొల్లగొట్టొచ్చనే దానిపై చర్చించేందుకు నిర్వహించిన సమావేశాలన్నింటిలోనూ వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి, అప్పట్లో ఆ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి, నాటి ఐటీ సలహాదారు రాజ్ కెసిరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్‌తో కలిసి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



## రాజకీయాల్లోకి... కొత్త తరం రావాలి

- గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయి
- ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయింది
- రాజకీయాల్లోకి కొత్తతరం రావాలి : రాహుల్ గాంధీ

..2వ పేజీలో



బిగ్ అటాక్

## పాకిస్థాన్‌లో భారీ దాడి..

10 మంది సైనికులు హతం

- ఈ దాడితో కాన్వాయ్‌లోని ఒక వాహనం పూర్తిగా ధ్వంసమైపోయింది
- ఇది బెలూచ్ విప్లవకారుల తాజా యుద్ధ ప్రకటనగా చెబుతున్నారు
- ఈ ఘటనకు సంబంధించిన వీడియోను బీఎల్‌ఏ స్వయంగా విడుదల చేసింది
- బీఎల్‌ఏ మరోసారి పాకిస్థాన్ ఆర్మీకి భారీ హెచ్చరిక జారీ చేసింది
- ఈ ఘటన తర్వాత సైనిక వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది
- పాకిస్థాన్ సైన్యం కాస్త అతలాకుతలం అవుతున్నట్లు తెలుస్తోంది

పాకిస్థాన్‌లోని బెలూచిస్థాన్‌లో భారీ దాడి జరిగింది. పాక్ ఆర్మీ కాన్వాయ్‌పై బీఎల్‌ఏ (బెలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ) దాడి చేసింది. ఈ ఘటనలో 10 మంది పాకిస్తాన్ సైనికులు హతమయ్యారు.

పాకిస్థాన్‌లోని బెలూచిస్థాన్‌లో భారీ దాడి జరిగింది. పాక్ ఆర్మీ కాన్వాయ్‌పై బీఎల్‌ఏ (బెలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ) దాడి చేసింది. ఈ ఘటనలో 10 మంది పాకిస్థాన్ సైనికులు మృతిచెందారు. పాకిస్థాన్‌కు చెందిన బెలూచిస్థాన్ ప్రావిన్స్‌లో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు ..2వ పేజీలో

# మత్స్యకారుల జీవితాల్లో... వెలుగులు నింపుతాం..!!

గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రుణాలు ఏం చేశారో కూడా లెక్కలు లేవని సీఎం చంద్రబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే జాలర్ల దశదిశ మారిందన్నారు.

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపడమే ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యం

ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. వారి సమస్యలను పరిష్కరిస్తాం

"ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 'మత్స్యకారుల సేవలో' పేరుతో మత్స్యకార భరోసా పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు.

- మత్స్యకారుల సేవలో' పేరుతో మత్స్యకార భరోసా పథకానికి శ్రీకారం
- మొత్తం రూ.259 కోట్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు..
- హైదరాబాద్ వెళ్లినా.. ఢిల్లీ వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది
- 26 జిల్లాల్లో తక్కువ తలసరి ఆదాయం శ్రీకాకుళం జిల్లాదే..
- ఈ జిల్లాలో తెలివితేటలు, నాయకత్వానికి కొదవలేదు..
- స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశాను..
- ప్రజల ఆదాయం పెంచాలి...ప్రజల జీవనప్రమాణాలను మెరుగుపరచాలి
- వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతాం..
- గత ప్రభుత్వ హయాంలో రూ.10లక్షల కోట్లు అప్పులు చేశారు
- గతంలో ఎర్రన్నాయుడు ఉద్దానం ప్రాంతానికి నీళ్లు సాధించారు
- దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29శాతం ఏపీ నుంచే ఉంటుంది
- మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది
- మత్స్యకారుల పిల్లల్ని బాగా చదివించే బాధ్యత తీసుకుంటాం..
- ఎచ్చర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం
- స్థానిక ఉద్యోగాలు ఈ ప్రాంత వాసులకే వచ్చేలా చర్యలు తీసుకుంటాం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

2లో



**ఎచ్చెర్ల:** మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎన్డీయే ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 'మత్స్యకారుల సేవలో' పేరుతో మత్స్యకార భరోసా పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు వేట విరామ సమయానికి సంబంధించి భృతి కింద ఒక్కో కుటుంబానికి ఇచ్చే మొత్తాన్ని రూ.10 వేల

# ఏపీ లిక్కర్ స్కామ్‌లో బిగ్‌బాస్‌ను... జైలుకు పంపాలి..!!

బిగ్ బాస్ దురాశ వల్ల నాసిరకం మద్యం తాగి ఎందరో పేదలు ప్రాణాలు కోల్పోయారు

మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డిపై మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జగన్ జమానాలో జరిగిన లిక్కర్ స్కామ్ ఓ అంతర్జాతీయ కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.

- మద్యపానం నిషేధ హామీతో అధికారంలోకి వచ్చి, మద్యంతో పేదల ప్రాణాలు తీయటం క్షమించరాని నేరం
- జగన్ జమానాలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో ఇప్పటి వరకూ రూ.3200కోట్లు మాత్రమే సీఐడీ వెలికితీసింది
- సీఐడీ మద్యం కుంభకోణం దర్యాప్తులో మరింత లోతుగా వెళ్లాలి
- డిపోలకు పోకుండా అనధికారికంగా బయటకు వెళ్లిన మద్యం కుంభకోణం రూ.10వేల కోట్లకు పైమాటే ఉంటుంది
- సీఐడీ దర్యాప్తులో ఒక్కో సమాచారం బయటకు వస్తుంటే ఈడీ ఇంకా ఎందుకు జోక్యం చేసుకోవట్లేదు
- జగన్ జమానాలో జరిగిన లిక్కర్ స్కామ్ ఓ అంతర్జాతీయ కుంభకోణమని షాకింగ్ కామెంట్స్..
- రూ.1.35లక్షల కోట్లు నగదు రూపంలో బదిలీ చేసి డిజిటల్ ఆంధ్రాని కాస్తా క్యాషాంధ్రగా మార్చారు
- మనుషుల ప్రాణాలు తీసే రసాయనాలు జగన్ హయాంలో జరిగిన మద్యం సరఫరాలో ఉన్నాయి
- నాసిరకం మద్యంతో ఎందరో పేదల ప్రాణాలు పోయాయని, దీనికి బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్
- మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

2లో

**అమరావతి:** మద్యం కుంభకోణంలో అసలు బిగ్ బాస్‌ను జైలుకు పంపాలని మాజీమంత్రి,తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. బిగ్ బాస్ దురాశ వల్ల నాసిరకం మద్యం తాగి ఎందరో పేదలు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. మద్యం కుంభకోణం విషయంలో వెంటనే కేంద్రం జోక్యం చేసుకుని సీబీఐ, ఈడీని రంగంలోకి దింపాలని అన్నారు. ఇవాళ(శనివారం) నెల్లూరులోని టీడీపీ కార్యాలయంలో సోమిరెడ్డి మీడియాతో మాట్లాడారు. మద్యపానం నిషేధ హామీతో అధికారంలోకి వచ్చి, మద్యంతో పేదల ప్రాణాలు తీయటం క్షమించరాని నేరమని అన్నారు. జగన్ జమానాలో జరిగిన లిక్కర్ కుంభకోణంలో ఇప్పటి వరకూ రూ.3200 కోట్లు మాత్రమే సీఐడీ వెలికితీసిందని, అనధికార లావాదేవీలు ఇంకా పెద్దమొత్తంలో జరిగాయని ఆరోపణలు చేశారు. సీఐడీ మద్యం కుంభకోణం దర్యాప్తులో మరింత లోతుగా వెళ్లాలని అన్నారు. డిపోలకు పోకుండా అనధికారికంగా బయటకు వెళ్లిన మద్యం కుంభకోణం రూ.10వేల కోట్లకు పైమాటే ఉంటుందని చెప్పారు. సీఐడీ దర్యాప్తులో ఒక్కో సమాచారం బయటకు వస్తుంటే ఈడీ ఇంకా ఎందుకు జోక్యం చేసుకోవట్లేదని ప్రశ్నించారు. జగన్ జమానాలో జరిగిన లిక్కర్ స్కామ్ ఓ అంతర్జాతీయ కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు. రూ.1.35లక్షల కోట్లు నగదు రూపంలో బదిలీ చేసి డిజిటల్ ఆంధ్రాని కాస్తా క్యాషాంధ్రగా మార్చారని విమర్శించారు. జగన్ హయాంలో అడిగిన లంచాలు





# అన్ని వర్గాల ఆకాంక్షలు.. నెరవేర్చడమే మా లక్ష్యం

దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం

- ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశాం
- రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తున్నాం..
- వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం..
- ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

..2వ పేజీలో

**హైదరాబాద్:** సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలు నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దీనికోసం అనేక పథకాలను తీసుకొచ్చామన్నారు. దేశంలోనే అతిపెద్ద రైతు రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఇప్పటికే రూ.20 వేల కోట్లు రుణమాఫీ చేశామని చెప్పారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన భారత్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. " రైతు భరోసా కింద ఎకరాకు రూ.12

సూర్య
ఆదివారం 27 ఏప్రిల్, 2025

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతాం..!!

**(మొదటిపేజి తరువాయి)** నుంచి రూ.20 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. మొత్తం రూ.259 కోట్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. " హైదరాబాద్ వెళ్లినా.. ఢిల్లీ వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది. ఆర్మీలో ఎక్కువ పని చేసేవారు ఇక్కడి వారే. 26 జిల్లాల్లో తక్కువ తలసరి ఆదాయం శ్రీకాకుళం జిల్లాదే. ఈ జిల్లాలో తెలివితేటలు, నాయకత్వానికి కొదవలేదు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశాను. నేనూ బటన్ నొక్కవచ్చు.. కానీ, మీ కష్టాలు తెలుసుకునేందుకే వచ్చా. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలి. ప్రజల ఆదాయం పెంచాలి. ప్రజల జీవనప్రమాణాలను మెరుగుపరచాలి. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతాం. గత ప్రభుత్వ



హయాంలో రూ.10లక్షల కోట్లు అప్పులు చేశారు. వాటితో ఏం చేశారో లెక్కలు కూడా లేవు. గతంలో ఎర్రన్నాయుడు ఉద్దానం ప్రాంతానికి నీళ్లు సాధించారు. ఎంపీ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఇప్పుడు భోగాపురం విమానాశ్రయం పూర్తికాబోతోంది. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29శాతం ఏపీ నుంచే ఉంటుంది. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. మత్స్యకారుల పిల్లల్ని బాగా చదివించే బాధ్యత తీసుకుంటాం. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశాం. ఎచ్చర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం. స్థానిక ఉద్యోగాలు ఈ ప్రాంత వాసులకే వచ్చేలా చర్యలు తీసుకుంటాం" అని చంద్రబాబు అన్నారు.

## ఏపీ లిక్కర్ స్కామ్‌లో బిగ్‌బాస్‌ను

# జైలుకు పంపాలి

**(మొదటిపేజి తరువాయి)** ఇవ్వలేక నాటి వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మెక్ డోవెల్స్ కంపెనీని మూసేసుకున్నారని అన్నారు. మనుషుల ప్రాణాలు తీసే రసాయనాలు జగన్ హయాంలో జరిగిన మద్యం సరఫరాలో ఉన్నాయని అత్యున్నత ల్యాబ్‌లు నిర్ధారించాయని చెప్పుకొచ్చారు. నాసిరకం మద్యంతో ఎందరో పేదల ప్రాణాలు పోయాయని, దీనికి బాధ్యులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేశారు. నాసిరకం మద్యంతో ప్రాణాలు కోల్పోయిన వారిలో ఎక్కువశాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారని చెప్పారు. రూ.100 కోట్ల మద్యం కుంభకోణానికే అరవింద్ కేజ్రీవాల్ అరెస్టైతే... జగన్ హయాంలో జరిగింది రూ.10వేల కోట్ల పై బడిన కుంభకోణం జరిగిందని ఆరోపించారు. కరోన సమయంలో కేవలం 42రోజులు మాత్రమే మద్యం దుకాణాలను మూసివేశారని చెప్పారు. మిగిలిన రోజుల్లో మద్యం దుకాణాల్లో అమ్మకాలు తగ్గి అనధికార అమ్మకాలు పెరిగాయని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు.

## రాజకీయాల్లోకి...

# కొత్త తరం రావాలి

### గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయి

### ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా మారిపోయింది

### రాజకీయాల్లోకి కొత్తతరం రావాలి : రాహుల్ గాంధీ

**హైదరాబాద్:** గత పదేళ్లలో ప్రపంచ రాజకీయాలు మారిపోయాయని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ అన్నారు. ఆధునిక సామాజిక మాధ్యమాలతో అంతా



మారిపోయిందన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. రాజకీయాల్లోకి కొత్తతరం రావాలని ఆకాంక్షించారు. అప్పుడే కొత్త ఆలోచనలు పుట్టుకొచ్చి, దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికలకు ముందు కన్యాకుమారి నుంచి సుమారు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు రాహుల్ గుర్తు చేసుకున్నారు. పాదయాత్రకు ముందు చాలా ఆలోచించానని, అయితే, మొదలు పెట్టిన తర్వాత వెనకడుగు వేయలేదని అన్నారు. ఆ తర్వాత చాలా మంది తనతో కలిసి నడవడం మొదలు పెట్టినట్లు చెప్పారు.

# పాకిస్థాన్‌లో భారీ దాడి..

### 10 మంది సైనికులు హతం

**(మొదటిపేజి తరువాయి)** నెలకొన్నాయి. బెలూచ్ ఫ్రీడమ్ ఫైటర్స్ రిమోట్ కంట్రోల్‌తో పాక్ ఆర్మీ కాన్వాయ్‌ను పేల్చేశారు. ఈ దాడిలో కనీసం 10 మంది పాకిస్థాన్ సైనికులు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఈ దాడితో కాన్వాయ్‌లోని ఒక వాహనం పూర్తిగా ధ్వంసమైపోయింది. ఇది బెలూచ్ విప్లవకారుల తాజా యుద్ధ ప్రకటనగా చెబుతున్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను బీఎల్ఏ స్వయంగా విడుదల చేసింది. ఈ వీడియోలో పేలుళ్లు, కాల్పుల శబ్దాలు, నాశనమైన పాక్ ఆర్మీ వాహనాలు కనిపిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ దాడితో పాటు బీఎల్ఏ మరోసారి పాకిస్తాన్ ఆర్మీకి భారీ హెచ్చరిక జారీ చేసింది. 'ఇదైతే కేవలం ప్రారంభం మాత్రమే. పాక్ ఆర్మీకి ఇకపై భద్రత ఉండదు. మేం మా హక్కుల కోసం చివరి వరకు పోరాడతాం' అంటూ వారు ఓ ప్రకటనను విడుదల చేశారు. అయితే ఈ ఘటనపై మాత్రం పాకిస్థాన్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన కూడా విడుదల చేయలేదు. కానీ ఈ ఘటన తర్వాత సైనిక వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. పాకిస్థాన్ సైన్యం కాస్త అతలాకుతలం అవుతున్నట్లు తెలుస్తోంది. బెలూచిస్థాన్‌లో భద్రతా వ్యవస్థ మరింత కఠినంగా అమలు చేయబోతున్నట్టు సమాచారం. ఎన్నో దశాబ్దాలుగా స్వతంత్ర బెలూచిస్థాన్ కోసం బీఎల్ఏ పోరాడుతోంది. పాక్ ప్రభుత్వం తమ హక్కులను దూరం చేస్తోందని ఆరోపిస్తూ వరుసగా దాడులకు పాల్పుడుతోంది బీఎల్ఏ. గత కొన్ని నెలలుగా బీఎల్ఏ కార్యకలాపాలు మరింత ఉధృతంగా మారాయి. ఈ దాడి తర్వాత పాక్‌లో పరిస్థితి అత్యంత అస్థిరంగా మారింది. ప్రజల్లో భయం, భద్రతా వర్గాల్లో ఆందోళన నెలకొంది. బెలూచిస్థాన్ మాత్రం తమకు ప్రత్యేకమైన దేశం కావాలంటూ మొదటి నుంచి పోరాడుతోంది. తాజాగా పాక్ ఆర్మీ వాహనాన్ని బీఎల్ఏ పేల్చివేయడంతో ఇరు పక్షాల మధ్య పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

## అన్ని వర్గాల ఆకాంక్షలు

# నెరవేర్చడమే మా లక్ష్యం

**(మొదటిపేజి తరువాయి)** వేలు ఇస్తున్నాం. వరికి మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇస్తున్నాం. పట్టభద్రులు సర్టిఫికెట్ తీసుకుంటున్నారు. కానీ ఉద్యోగాలు లేవు. యువత కోసం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చాం. ప్రజలకు ఏ సమయంలో ఏది అవసరమో కాంగ్రెస్‌కు బాగా తెలుసు" రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమ్మిట్‌కు పలువురు మంత్రులు, కాంగ్రెస్ నేతల, విదేశీ



ప్రతినిధులు హాజయ్యారు. వివిధ అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయి. బహుళత్వం-వైవిధ్యం, పోలరైజేషన్‌ను అధిగమించడం, వేగవంతమైన న్యాయం, అనిశ్చితికాలంలో ఆర్థిక న్యాయం, ప్రపంచ శాంతి, న్యాయంపై చర్చలు జరుగుతున్నాయి.

# ఉగ్రమూకల దుర్మార్గాలు..

### పహల్గామ్‌లో టూరిస్టులను చంపే ముందు ప్యాంటు విప్పి.. నివేదికలో సంచలన విషయాలు

**పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన 26 మంది బాధితుల ప్రాథమిక పరీక్షలో ఆందోళనకరమైన విషయాలు వెలుగుచూశాయి.. బయటకు వచ్చిన వివరాల ప్రకారం.. ఉగ్రవాదులు మతాన్ని అడిగి దారుణంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది.. మరణించిన 26 మందిలో... దాదాపు 20 మంది పురుషుల ప్యాంటు జిప్ తీయడం లేదా.. ప్యాంటు క్రిందికి లాగినట్లు అధికారులు కనుగొన్నారు.. టూరిస్టులపై కాల్పులు జరిపే ముందు.. మతాన్ని గుర్తించడానికి ఉగ్రవాదులు క్రూరంగా ప్రవర్తించారు..**

పహల్గామ్‌లో ఉగ్రవాదుల అమానుష చర్య భారత్‌తోపాటు ప్రపంచాన్నే ఉలిక్కి పడేలా చేసింది.. మతాన్ని అడిగి.. వెతికి మరీ, గుర్తు పట్టి మరీ కాల్పులు జరిపిన హేయమైన చర్య దిగ్భ్రాంతికి గురిచేసింది. జమ్ముకశ్మీర్ కనీవినీ ఎరుగని వికృతమైన ఉగ్రవాద దాడిలో మొత్తం 28 మంది చనిపోయారు.. ఈ ఘాతుకంపై ఆసేతుహిమాచలం కుతకుత ఉడికిపోతోంది. పహల్‌గామ్ ఉగ్ర దాడికి వ్యతిరేకంగా పాకిస్తాన్ పై చర్యలు తీసుకోవాల్సిందే.. అంటూ రగిలిపోతోంది.. అయితే.. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన 26 మంది బాధితుల ప్రాథమిక పరీక్షలో ఆందోళనకరమైన విషయాలు వెలుగుచూశాయి.. బయటకు వచ్చిన వివరాల ప్రకారం.. ఉగ్రవాదులు మతాన్ని అడిగి దారుణంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది.. మరణించిన 26 మందిలో.. దాదాపు 20 మంది పురుషుల ప్యాంటు జిప్ తీయడం లేదా.. ప్యాంటు క్రిందికి లాగినట్లు అధికారులు కనుగొన్నారు.. టూరిస్టులపై కాల్పులు జరిపే ముందు.. మతాన్ని గుర్తించడానికి ఉగ్రవాదులు చేసిన ప్రయత్నం ఇది అని టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదించింది. వేరే మతాన్ని లక్ష్యంగా హత్యలు చేసే ముందు.. బాధితుల మతాన్ని గుర్తించడానికి.. ఉగ్రవాదులు ఇలా చేశారని ఆర్మీ సిబ్బంది,



జమ్మూ కాశ్మీర్ పోలీసులు, స్థానిక పరిపాలన అధికారులతో కూడిన ఉమ్మడి బృందం విశ్వసిస్తోంది. మృతుల కుటుంబాలు తీవ్ర షాక్‌లో ఉండవచ్చు.. కానీ మృతదేహాలను వెలికితీసిన సిబ్బంది వాటిని కవర్లతో కప్పి ఉంచారంటూ నివేదికలో తెలిపింది.. ఉగ్రవాదులు పర్యాటకుల గుర్తింపు కార్డులను కూడా తనిఖీ చేసి, ఇస్లామిక్ పద్యం.. కల్మాను పఠించమని బలవంతం చేశారు . అలా చేయని వారిని %-% వారు ముస్లింలు కాదని సూచిస్తూ %-% కాల్చి చంపారు. ఎఫ్ఐఆర్ కోసం వివరాలను నమోదు చేయడానికి మృతదేహాలను నిశితంగా పరిశీలించే పనిలో ఉన్న అధికారుల బృందం ఈ క్రూరమైన మతపరమైన ప్రొఫైలింగ్ సంకేతాలను గుర్తించింది.. సున్నతి కోసం తనిఖీ చేయడానికి లోదుస్తులను లాగినట్లు కూడా ఇందులో ఉంది. ప్రత్యక్ష సాక్షుల కథనాలు ఈ పరిశోధనలను ధృవీకరిస్తున్నాయి.. పహల్గామ్ ఊచకోతకు కారణమైన ఉగ్రవాదులు బాధితులను చంపే ముందు వారి మతపరమైన గుర్తింపును ధృవీకరించారని నిర్ధారించాయి. దాడిలో పాల్గొన్నవారు ఆధార్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్‌లు వంటి గుర్తింపు పత్రాలను చూపించాలని డిమాండ్ చేశారని, బాధితులను కల్మా (ఇస్లామిక్ విశ్వాసం %-% ప్రకటన) పఠించమని ఆదేశించారని.. సున్నతి చేయించుకున్నారా..? లేదా చూడడానికి వారి లోదుస్తులను తొలగించమని కూడా బలవంతం చేశారని బాధితులు తెలిపారు.. ఇది సాధారణంగా ముస్లిం పురుషులతో ముడిపడి ఉన్న ఆచారం. ఉగ్రవాదులు ఈ మూడు 'పరీక్షల' ద్వారా హిందూ గుర్తింపును నిర్ధారించుకున్న తర్వాత.. వారు వారిని చాలా దగ్గరగా కాల్చి చంపారు. మంగళవారం జరిగిన దాడిలో మరణించిన 26 మంది పురుషులలో 25 మంది హిందువులుగా గుర్తించి .. కాల్పులు జరిపి చంపారని అధికారులు పేర్కొన్నారు.. కాగా.. పహల్గామ్ ఊచకోతపై దర్యాప్తు వేగం పుంజుకుంది. జమ్మూ కాశ్మీర్ పోలీసులు, ఇంటెలిజెన్స్ బ్యూరో (%×దీ%), రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (%=ూఔ%) అధికారులతో కూడిన సంయుక్త బృందం ప్రస్తుతం ట్రాల్, పుల్వామా, అనంతనాగ్, కుల్గాం వంటి ప్రాంతాల నుండి దాదాపు 70 మంది ఉగ్రవాద సానుభూతిపరులను విచారిస్తున్నట్లు భద్రతా సంస్థల వర్గాలు తెలిపాయి. ప్రారంభంలో, దాదాపు 1,500 మంది జాబితాను సిద్ధం చేశారు.. ఈ జాబితాను ఇప్పుడు 70 మంది వ్యక్తులకు కుదించారు.. వారు పహల్గామ్ దాడి బృందానికి లాజిస్టికల్ మద్దతు అందించారని బలంగా అనుమానిస్తున్నారు.. ఇదిలాఉంటే.. ఉగ్రవాదుల ఏరివేతకు.. భద్రతా బలగాలు.. అన్ని ప్రాంతాల్లో సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి..

# ఏనుగుల దాడిలో వ్యక్తి మృతి..

### పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

**తిరుపతి జిల్లాకు చెందిన సిద్ధయ్య అనే వ్యక్తి ఏనుగుల దాడిలో మృతిచెందారు. ఈ ఘటనపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు.**

**తిరుపతి:** తిరుపతి జిల్లా, చిన్నగొట్టిగల్లు మండలం దాసరిగూడెం గ్రామానికి చెందిన 72 ఏళ్ల ఆర్.సిద్ధయ్య అనే వ్యక్తి ఏనుగుల దాడిలో దుర్మరణం చెందాడు. సిద్దయ్య మృతికి ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంతాపం తెలిపారు. కుటుంబ



పెద్దను పోగొట్టుకున్న వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల రూపాయల పరిహారం ఇస్తున్నట్టు ప్రకటించారు. ఏనుగుల సంచారాన్ని, వాటి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమీప గ్రామ ప్రజలకు సమాచారాన్ని అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు వన్యప్రాణుల నుంచి ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు

**ఆ ఘటన తెలిసి ఆవేదన చెందాను: పవన్ కల్యాణ్**


డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అవిడి గ్రామం వద్ద ఈ రోజు చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో తొమ్మిదిమంది మహిళ ఉపాధి హామీ శ్రామికులు గాయాల పాలైన ఘటన తెలిసి ఆవేదన చెందానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తక్షణమే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి చికిత్స అందించడంపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించే బాధ్యతలను ఒక అధికారికి అప్పగించాలని అన్నారు. జిల్లా యంత్రాంగం పరిశీలించి, ఆర్థిక సహాయం అందించే చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌ను పవన్ కల్యాణ్ ఆదేశించారు.

## మీ సమస్యలను తెలుసుకునేందుకు

# నేరుగా వచ్చా..

**గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రుణాలు ఏం చేశారో కూడా లెక్కలు లేవని సీఎం చంద్రబాబు విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే జాలర్ల దశదిశ మారిందన్నారు.**

**శ్రీకాకుళం :** జిల్లా పర్యటనలో భాగంగా 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈరోజు (శనివారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. టీడీపీకి వెనుకబడిన వర్గాలే వెన్నెముక అని అన్నారు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశానని.. కొందరు జాలర్ల



ఆదాయం కూడా కాజేస్తున్నారని తెలిపారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఎన్ని ఇబ్బందులున్నా మత్స్యకారుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. గత ఎన్నికల్లో వెనకబడిన వర్గాలన్నీ కూటమికి అండగా నిలిచాయని.. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు తీసుకొస్తామని సీఎం వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారని.. వైసీపీ హయాంలో తీసుకొచ్చిన రుణాలు ఏం చేశారో కూడా లెక్కలు లేవని విమర్శించారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే జాలర్ల దశదిశ మారిందన్నారు. వేట విరామ సమయంలో జాలర్లకు ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. పథకం కింద 1,29,178 కుటుంబాలకు రూ.259 కోట్ల లబ్ధి చేకూరుతోందని చెప్పారు. 'గత నాయకుల మాదిరిగా మేము కూడా బటన్ నొక్కొచ్చు కానీ.. నేరుగా మీ దగ్గరికే వచ్చాం.. మీ సమస్యలు తెలుసుకున్నాం. మీ కష్టాలు తెలుసుకుని నేరుగా పథకాలు అందిస్తున్నాం' అని తెలిపారు. అన్ని మత్స్యకార గ్రామాలను బాగుచేస్తామని తెలిపారు. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలని.. ప్రజల ఆదాయం పెంచాలన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను ప్రభుత్వం మెరుగుపరిచాలన్నారు. గతంలో నేతలు వస్తే చెట్లు నరికేయడం.. పరదాలు కట్టడం జరిగేవని విమర్శించారు. దూకుడుగా ఆపరేషన్ కగార్.. మరో రెండు రోజుల్లో.. గతంలో ఉద్దానం ప్రాంతానికి ఎర్రన్నాయుడు నీళ్లు సాధించారని గుర్తుచేశారు. ఇప్పుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తికాబోతోందన్నారు. మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు రావాలన్నారు. 9 షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం చేపడుతున్నామని..ఏడాదిలోగా షిప్పింగ్ హార్బర్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో ఏపీ నుంచే 29% అని చెప్పుకొచ్చారు. మత్స్యకారుల పిల్లలను బాగా చదివించే బాధ్యత తీసుకుంటామన్నారు. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేశామని..అవకాశాలను ఉపయోగించుకుని ముందుకు సాగాలని అన్నారు. ఎచ్చెర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్థానికులకే ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

**ఏం తక్కువ మన జిల్లాకు: రామ్మోహన్**

'మా కంటే చిన్న వయస్సులో ఉన్నవారిలా చంద్రబాబు అహర్నిశలు పనిచేస్తున్నారు. వేట నిషేధ భృతి పెంచుతానని హామీ ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు. జీవో 217 కూడా రద్దు చేసి మత్స్యకారుల హక్కులు కాపాడారు. వెనుకబడిన జిల్లా అంటూ విని విని విని బాధపడుతూ వచ్చా .. శ్రీకాకుళం సెట్ ఇవ్వాలంటే.. మన మైండ్ సెట్ మారాలి. సుదీర్ఘ తీర ప్రాంతంలో ఒక్క పోర్ట్ లేకపోయింది. పోర్ట్‌తో పాటు ఎయిర్ పోర్ట్ కూడా నిర్మిస్తాం. కేంద్రంతో మాట్లాడి జెట్టీలు, హార్బర్‌లు నిర్మిస్తాం. ఏం తక్కువ మన జిల్లాకు. అన్ని వనరులు ఉన్నాయి. యువత ఉపయోగించుకోవాలి.. సహకారం అందిస్తాం' అని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. కాగా.. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా మత్స్యకార కుటుంబాలకు రూ.20 వేల చొప్పున సాయం అందిచనున్నారు. సముద్రంలో వేట విరామ సమయంలో ఆర్థిక సాయం అందించనున్నారు.ఈ పథకం కింద 1,29,178 కుటుంబాలకు రూ.258 కోట్ల లబ్ధి చేకూరనుంది.

## భార్య ఘాతుకం.. ప్రియుడితో కలిసి భర్తకు ఉరి

**కందుకూరు:** ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిందో మహిళ. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా కందుకూరు పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. దన్నారం గ్రామానికి చెందిన ప్రవీణ్, ప్రమీల భార్యాభర్తలు. వీరికి ఇద్దరు సంతానం. గత కొంత కాలంగా ప్రమీల మరో వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ క్రమంలో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన తర్వాత తన ప్రియుడితో కలిసి ప్రవీణ్‌కు ఉరివేసి హత్య చేసింది. ఆ తర్వాత అతడే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించేందుకు ఇద్దరూ ప్రయత్నించారు. అనుమానం వచ్చిన ప్రవీణ్ తల్లిదండ్రులు, గ్రామస్థులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమీలతో పాటు ఆమె ప్రియుడ్ని అదుపులోకి తీసుకొని విచారించడంతో అసలు విషయం బయటపడింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కందుకూరు పోలీసులు తెలిపారు.

### వైకాపా ప్రచార విభాగం
## రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నిసార్ బాషా

**వేంపల్లె ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా వేంపల్లెకు చెందిన నిసార్ బాషా, నియమితులయ్యారు. పార్టీ



అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నియామక ఉత్తర్వులను కేంద్ర కార్యాలయం శుక్రవారం అందజేసింది. ఈ మేరకు శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసింది. దీంతో నిసార్ బాషా కు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవి అవకాశం కల్పించిన మాజీ సిఎం, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు కు కృతజ్ఞత తెలుపుతూ, ముఖ్యంగా తన రాజకీయ గురువు అయిన జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవి కుమార్ రెడ్డి, కీ ప్రత్యేక కృతజ్ఞతలు వెల్లడించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేస్తామన్నానని, నిసార్ బాషా,అన్నారు.

### మే ఒకటో తేదీన వెంకటేశ్వర...
## కంటి హాస్పటల్లో ఉచిత ఒపీ



**ఎమ్మిగనూరు టౌన్ ఏప్రిల్ 26 సూర్య న్యూస్** ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు వివర్స్ కాలనీ సీతారామాంజనేయ స్వామి టెంపుల్ దగ్గర వెంకటేశ్వర కంటి హాస్పటల్లో ఉచిత ఒపీ సద్వినియోగం చేసుకోవాలని కంటి వైద్య నిపుణులు నాగ వంశీ కృష్ణ కోరారు. అడిమి వెంకటేశ్వర్లు 70వ జయంతి సందర్భంగా మే ఒకటో తేదీన వెంకటేశ్వర కంటి హాస్పటల్లో . ఉదయం 9:00 నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఉచిత ఓపి చూడబడను.పట్టణ గ్రామీణ ప్రజలు కంటి చూపు బాధపడుతున్న వారికి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


### అవయవ దానం మానవతా కోణంతో చేసే..
## ఒక గొప్ప పని

**అవయవ దానంతో మరో వ్యక్తికి పునర్జన్మను ఇవ్వొచ్చు**

**అవయవదానానికి ముందుకు రావాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 26సూర్య న్యూస్ :** అవయవ దానం మానవతా కోణం తో చేసే ఒక గొప్ప పని అని, అవయవ దానంతో మరొక వ్యక్తికి పునర్జన్మను ఇవ్వొచ్చు అని జిల్లా






కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.శనివారం కిమ్స్ హాస్పిటల్ లో అవయవ దానం పై నిర్వహించిన అవగాహనా సదస్సులో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవయవ దానం కేవలం దానం కాదు, కొన్ని జీవితాల్లో వెలుగులు నింపే ఆచరణ అని తెలిపారు..అవయవాలను దానం చేయడం ద్వారా, అవసరమైన వారికి కొత్త జీవితం దొరుకుతుందని, చనిపోయిన తర్వాత కూడా బతికిఉండే అవకాశాన్ని కలిగిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. కిమ్స్ హాస్పిటల్ లో ఇప్పటి వరకు 50 కి పైగా కిడ్నీ మార్పిడులు చేయడం గొప్ప విషయమని అభినందించారు. శరీరంలో ఒక భాగాన్ని తీసివ్వడం చిన్న విషయం కాదు అన్నారు.. ప్రేమతో, మానవతా కోణంతో మాత్రమే అవయవదానం సాధ్యం అని కలెక్టర్ తెలిపారు..ఇదే విధంగా జీవన్ దాన్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవయవ దానాన్ని అమలు చేస్తున్నాయని, ఈ గొప్ప పనిని అందరూ ప్రోత్సహించి, ఆపదలో ఉన్నవారికి, అవసరమైన వారికి కొత్త జీవితాన్ని ఇవ్వాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జీవన్ దాన్ ద్వారా లక్ష అవయవ దానాలను లక్ష్యంగాచేర్చుకోవడం జరిగిందన్నారు..అవయవదానాన్ని ప్రోత్సహించాలని, ఎన్జీవోలు తదితరులు అవయవ దాన ప్రక్రియ లో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అవయవదానాలు డొనేట్ చేసిన కుటుంబ సభ్యులకు మొక్కలు అందచేసి కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భాస్కరరావు, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కిమ్స్ ఆస్పత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మత్స్య కారులకు బరోసాగా
## కూటమి ప్రభుత్వం

**సూళ్లూరుపేట ఏప్రిల్ 26 సూర్య న్యూస్** తిరుపతి జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మత్స్యకారుల సేవలో అనే కార్యక్రమంలో




సూళ్లూరుపేట శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయ శ్రీ పాల్గొన్నారు అనంతరం శాసన సభ్యురాలు వారు మాట్లాడుతూ మత్స్యకారులకు చేపల వేట నిషేధమైన ఈ 60రోజుల కాలంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను భాగంగా 20 వేల రూపాయలు ఆర్థిక అభివృద్ధిని అందించడం జరుగుతుందని, దీనికి సూళ్లూరుపేట నియోజకవర్గం దొరవారిసత్రం,సూళ్లూరుపేట, తడ మండలాల్లో మొత్తం 1685 లబ్దిదారులు 20000 చొప్పున పొందారని, దీనికి మాన్య ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపడం జరిగింది.కార్యక్రమంలో తడ మండలం నుంచి బొమ్మన పలని, బొమ్మన శ్రీధర్,సుధాకర్,జయపాల్, దేశప్పన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాశం సర్దార్ అభినందన్ యాదవ్ జన్మదిన వేడుకలు

**శ్రీకృష్ణ అకాడమీ చైర్మన్ శ్రీకృష్ణదేవరాయ యాదవ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు**

**గుంటూరు ఏప్రిల్ 26 సూర్య న్యూస్ :** వర్సటైల్ సర్వీసెస్ ట్రస్ట్, శ్రీకృష్ణ అకాడమీ వ్యవస్థాపకులు పాశం సర్దార్ అభినంద్ యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కొరటిపాడు వాకింగ్ ట్రాక్ వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కారుణ్య దయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో షుగర్, బీపీతో పాటు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, రక్తపరీక్షలపై రాయితీలు అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పాశం శ్రీకృష్ణదేవరాయ యాదవ్ మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా డయాబెటిస్ వ్యాప్తి పెరుగుతోంది. శారీరక శ్రమ కొరవడడం, అపరిష్కృత ఆహారపు అలవాట్లు కారణంగా ఈ పరిస్థితి ఏర్పడుతోంది" అని పేర్కొన్నారు. ఓబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ, "ఆరోగ్యమే మహాభాగ్యం. నిత్యం నడక, వ్యాయామం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి" అని ప్రజలకు సూచించారు. అదేవిధంగా వసంత రాయపురం



ప్రాంతంలోని నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుర్రా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, "అన్నం పరబ్రహ్మ స్వరూపం. అలాంటి ఆహా రం దొరకని వారికి భోజనాన్ని అందించడమే మానవతా ధర్మం" అని



చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఆనంగి శ్రీనివాస్ యాదవ్, వార్డు అధ్యక్షుడు కన్నసాని బాజీ, ల్యాబ్ టెక్నీషియన్ రెబెకా, శ్రీకృష్ణ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.

### పేదల ఇళ్లను కూల్చిన వారిపై...
## చర్యలు చేపట్టాలి

**ఆ 9 ఇళ్లను కూల్చడం వెనుక మర్మం చెప్పాలని ధర్నా**


**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 26సూర్య న్యూస్** కాకినాడ జిల్లాలోని పెదపూడి మండలం దోమాడ గ్రామం చెరువుగట్టు ఎదురుగా ప్రభుత్వ భూమిలో నివాసులు ఏర్పాటు చేసుకొని




గత 60 ఏళ్లుగా ఉంటున్న పేదల ఇళ్లను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని అలాగే ఆ ప్రభుత్వ భూములో 9 ఇళ్లకు చెందిన కుటుంబాల వారిని అత్యవసరంగా తొలగించడం వెనుక ఎవరు ప్రయోజనాలు దాగి ఉన్నాయో ఆ మర్మాన్ని బహిర్గతం చేయాలని మాల మహానాడు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం తొమ్మిదిళ్లు కూల్చివేతకు గురై నిరాశ్రయులైన కుటుంబంలకు చెందిన వారితో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడుతూ దోమాడ గ్రామంలో గత 60 ఏళ్లుగా అన్ని హక్కులతో ఇల్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న వారిపై ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి కోసం మండల తహశీల్దార్, ఆర్ అండ్ బి జెఈ, దోమాడ గ్రామ కార్యదర్శి, పోలీసులు కలిసి బలవంతంగా ఖాళీ చేయించారన్నారు. ఈ ఇండ్లకు వెనకాల వ్యవసాయ భూమిని తుమ్మల గోవిందరాజులు అనే ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి లేఔట్ చేశారన్నారు. అతని కోసం ప్రభుత్వ వ్యవస్థ అంతా కలిసి ఈనెల 23వ తేదీన తెల్లవారుజామున వారిని బలవంతంగా ఖాళీ చేయించారన్నారు. తక్షణమే అధికారులపై కేసు నమోదు చేయాలని ఈ ఘటనపై మెజిస్ట్రీరియల్ విచారణ జరిపించాలన్నారు. ఎస్సీ గృహాలను కూల్చివేసిన రియల్ ఎస్టేట్ గోల్డెన్ సిటీ వ్యాపారి గోవిందరాజులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రంను అందించారు. ఈ ధర్నాలో బాధితులతో పాటు నాయకులు జి ఆదినారాయణ, సిద్ధాంతుల కొండబాబు, టి చంగల్ రావు ఏనుగుపల్లి కృష్ణ, జె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### కాకినాడ గేట్వే పోర్టు...
## లిమిటెడ్ పనులు పరిశీలన

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 26సూర్య న్యూస్** రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల



నవీన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, శనివారం జిల్లా అధికారులతో పోర్టును సందర్శించి సమీక్ష నిర్వహించారు. పోర్టుల సందర్శన నేపథ్యంలో జిల్లాకు విచ్చేసిన మంత్రిని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ రాహుల్ మీనా మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పోర్టులు భూసేకరణ, నిర్మాణంలో తలెత్తుతున్న సమస్యలపై ఆ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి చర్చించారు. జిల్లాలో ఆర్ అండ్ బి రోడ్ల పురోగతి వాటి స్థితిగతులు, భూసేకరణ వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి శాఖ, పోర్టుల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం తొండంగి మండలం పెరుమల్లాపురం కాకినాడ గేట్వే పోర్టు లిమిటెడ్ పనులను మరిటైన్ బోర్డు సీఈఓ ప్రవీణ్ ఆదిత్య, పోర్ట్ అధికారులు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పర్యటించారు.

### జగ్గంపేట మండల ప్రభుత్వ ఉద్యోగుల రక్తదాన శిబిరం
## ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జగ్గంపేట మార్కెట్ కమిటీ భవనం లో జగ్గంపేట మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో



రెడ్ క్రాస్ వారు ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉద్యోగుల రక్తదాన శిబిరాన్ని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతులు మీదుగా ప్రారంభించారు. రెడ్ క్రాస్ డాక్టర్ పరాసార ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు.అనంతరం రక్తదానం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను పేరుపేరునా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూనే స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో భాగంగా ఈరోజు రక్తదానం చేయడం చాలా అభినందనీయమని అన్నదానం చేస్తే ఆరోజు ఆకలి తీరుతుందని, విద్యాదానం చేస్తే మంచి ప్రయోజకులు అవుతారని, కానీ ప్రమాదంలో గాయపడి రక్తం కోసం ఎదురుచూస్తున్న వారికి రక్తదానం చేసి మీరందరూ ప్రాణదాత అవుతున్నారని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తం దానం ఇవ్వడం ద్వారా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు రాకుండా మంచి ఆరోగ్యంతో జీవనం సాగించవచ్చని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపీపీ అత్తులూ నాగబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎమ్మార్వో శ్రీరామ్, సిడిపిఓ పూర్ణిమ, ఎంఈఓ స్వామి, జిల్లా యుటిఎఫ్ నాయకులు పడాల వీర వెంకట సత్యనారాయణ (పి వీ) పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, వీఆర్ఏలు, యుటిఎఫ్ నాయకులు సచివాలయ సిబ్బంది, ఎన్ఆర్జిఎస్ సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు.

### ప్రతి మండలంలో భూ రీ సర్వే త్వరగతిన
## పూర్తి చేయాలి

**సూళ్లూరుపేట రెవిన్యూ డివిజనల్ అధికారి %జు% కిరణ్మయి**

**సూళ్లూరుపేట ఏప్రిల్26 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా వర్క్ షాప్ కం ఇంటరాక్షన్ మీటింగ్ తిరుపతి






జిల్లా సూళ్లూరుపేట డివిజనులోని తహశీల్దార్లు, రీ సర్వే ఉప తహశీల్దార్లు,డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్, సచివాలయ సర్వేయర్లు, మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్లు, గ్రామ రెవెన్యూ అధికారులకు అవగాహన మరియు ట్రైనింగ్ కార్యక్రమం సత్య సాయి కళ్యాణ మండపంలో జరిగింది. ఆర్డీవో మాట్లాడుతూ 9 మండలాలలో 60 రోజులలో సర్వే పూర్తి చేయాలని, సర్వే చేసే ముందు రైతులకు 15 రోజులకు ముందుగానే తెలియపరచాలని, రైతుల సమక్షంలోనే సర్వే చేయాలని, ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సర్వే చేసుకోవాలని తెలియజేశారు. ప్రతి ఒక్క రెవెన్యూ అధికారి సర్వే విషయంలో జాప్యం చేయకూడదని, తెలియజేశారు.

# మెరిసిన విద్యా కుసుమం

**ప్రతిభ చాటిన విద్యార్థినీకి జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదుగా సత్కారం**

**కర్నూలు, ఏప్రిల్ 26 సూర్య న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య పాఠశాల (కర్నూలు - K-9) శ్రీరామ్ నగర్ పాఠశాలలోని 100 శాతం ఉత్తీర్ణత ప్రతిభ కనబరచిన మా విద్యార్థిని పి.గీతికను జిల్లా కలెక్టర్ శ్రీ రంజిత్ భాషా, డిఈఓ సామ్యూల్ పాల్ సన్మానించారు. గీతిక కృషి, పట్టుదల ఇతరులకు గొప్ప ఆదర్శంగా నిలవాలని, మన జిల్లాకు ఇది గొప్ప గర్వకారణమని జిల్లా కలెక్టరు పి.గీతికను ప్రశంసించారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించడానికి కారణం, ఉత్తమ క్రమశిక్షణతో పాటు, మారుతున్న విద్యా వ్యవస్థకు అనుగుణంగా కృషిచేసిన ఏజీఎం సురేష్, R.I, వెంకటేశ్వర్లు, కో-ఆర్డినేటర్ రమణ, ప్రిన్సిపాల్ అన్నపూర్ణమ్మ, డీన్ లోకేష్ రెడ్డి, అధ్యాపక బృందం అందరి సహాయ సహకారాలతో ఇంతటి గొప్పవిజయం సాధించిన శ్రీరామ్ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థినీ పి.గీతికను జిల్లా కలెక్టర్, సునయన ఆడిటోరియం నందు ఘనంగా సన్మానించారు.



సూర్య
ఆదివారం 27 ఏప్రిల్, 2025

## ఉద్యాన పంటల పెంపకం పై అవగాహన

**సీతారామపురం ఏప్రిల్ 26 సూర్య న్యూస్** నిరుపయోగంగా ఉన్న బీడు భూములలో ఉద్యాన పంటలు పెంచాలని ఉద్యాన శాఖ అధికారి జయ శ్రీ పేర్కొన్నారు. శనివారం





సీతారామపురంలోని సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన శాఖ తరఫున పండ్లతోటల పెంపకం, హైబ్రిడ్ కూరగాయల సాగు, పూల తోటలో పంపకం, కొబ్బరి ముక్కల పెంపకం, వెదురు సాగు, పామాయిల్ సాగు, ఫామ్ మేకనైజేషన్, నీటి కుంటలు మొదలగు పథకాల గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రైతులకు ఉద్యాన శాఖ, ఉపాధి హామీ పథకాల గురించి వివరించి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ చెన్నారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏలకు వీఆర్వోగా...
## ప్రమోషన్లు కల్పించాలి

### తహసిల్దార్ కు వినతి పత్రం అందించిన గ్రామ రెవెన్యూ సహాయకులు

**మాచర్ల ఏప్రిల్ 26 సూర్య న్యూస్ :** వీఆర్ఏలకు వీఆర్వోగా ప్రమోషన్లు కల్పించాలని గ్రామ రెవెన్యూ సహాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని స్థానిక తహసిల్దార్



కార్యాలయం నందు శనివారం గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్య పరిష్కార దిశగా తాసిల్దార్ బి. కిరణ్ కుమార్ కు రెవెన్యూ సహాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే పే స్కేల్ అమలు పరచాలని, అదేవిధంగా ఏళ్ల తరబడి నామనీలుగా పనిచేస్తున్న వారిని "వీఆర్ఏ" లుగా నియమించాలని కోరారు. అంతేకాకుండా అర్హత ఉన్న "వీఆర్ఏ"లకు "వీఆర్వో"లుగా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు. అటెండర్ మరియు నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోటాను 20 శాతం నుండి 70% కి పెంచాలని, అక్రమ డ్యూటీలు రద్దు చేయాలని కోరారు.ఆ వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామ రెవెన్యూ సహాయకులు ఎం శ్రీనివాసరావు తీగల రామారావు బనికి ఆనందరాజు మాచర్ల శిరీష తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా వైఎస్ఆర్సిపి యాక్టివ్ సెక్రటరీగా ఒంగోలు పోసిబాబు మరియు
## ఉపాధ్యక్షులుగా కాకర్ల వెంకటేశ్వర రావు


**తాళ్లపూడి ఏప్రిల్ 26 సూర్య న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్సీపి పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా వివిధ విభాగాలకు సంబంధించి అధ్యక్షులను నియమిస్తున్నారు



ఈ సందర్భంగా ఇందులో భాగంగా కొవ్వూరు నియోజకవర్గం లోని తాళ్లపూడి గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు , మాజీ సర్పంచ్ మరియు మండల యువజన విభాగ అధ్యక్షుడిగా పార్టీకి ఎన్నో సేవలు చేసిన వంబోలు పోసి బాబును వైయస్సార్సీపి తూర్పుగోదావరి జిల్లా యాక్టివ్ సెక్రెటరీగా మరియు ఉపాధ్యక్షులుగా కాకర్ల వెంకటేశ్వర రావు నియమించారు ఈ సందర్భంగా ఈ నియామకం ద్వారా పార్టీలో మరింత జోష్ పెరిగిందని పార్టీ సీనియర్ నాయకులు వంబోలు పోసి బాబుకు అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా నిజాలను నిర్భయంగా మాట్లాడే తత్వాన్ని అలాగే పార్టీ పట్ల విధేయతను కలిగి ఉండటం వల్లన ఈ నియామకానికి ప్రధాన కారణమని సీనియర్ నాయకులు తమ తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు ఈ నియామకం ద్వారా వైయస్సార్సీపి మరింత బలపడుతుందని పార్టీ నాయకులు భావిస్తున్నారు ఈ సందర్భంగా వంబోలు పోసి బాబు మాట్లాడుతూ వైకాపా అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి అయిన జగన్మోహన్ రెడ్డి తన మీద ఉంచిన నమ్మకాన్ని పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని మరియు పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్సార్సిపి పార్టీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే మరియు కొవ్వూరు నియోజకవర్గం ఇన్చార్జి తలారి వెంకట్రావు కి మరియు తాళ్లపూడి మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

### పెహల్గామ్ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ
## రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు

**కాకినాడ బ్యూరో ఏప్రిల్ 26సూర్య న్యూస్** కోప్పవరం జంక్షన్ క్యాంపు కార్యాలయంలో సంతాపసభ నిర్వహించి అసువులు బాసిన వారికీ నివాళులు అర్పించారు ఈ సంద




ర్భంగా మాజీ జడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వర్లు, బిజేపీ నాయకులు కర్రి సత్యన్నారాయణ రాజు, క్యాంప్ కార్యాలయం పి ఆర్ ఓ మేకా లక్ష్మణమూర్తి మాట్లాడుతూ ఇది ఒక పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ధీటుగా జవాబు ఇవ్వాలని కోరుకున్నారు. అలాగే 26 మంది మృతుల స్మృతిలో 26 మొక్కలు నాటాలనే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని 2"నిముషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమం లో మాజీ మేయర్ ఆరిగెల శ్రీనివాస్ (బున్ని ) సానా సతీష్ బాబు ఫౌండేషన్ చెర్మెన్ తలాటం హరీష్,చింతపల్లి అర్జున్,బోళ్ల కృష్ణమోహన్, చక్రదరరావు, నాగిరెడ్డి బుజ్జి, రామునాయుడు, దుర్గాప్రసాద్, దొరబాబు, అనిల్,నాని, బర్ల శ్రీనివాస్,శేషు,కోటిపల్లి సతీష్,వాసు, కె వి వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నత్త నడకన అంగన్వాడి కేంద్రాలు ఆయాలే చిన్నారులకు దిక్కు

### ఎక్కువగా వీరబల్లి మండలంలోనే పక్కదారి పడుతున్న పౌష్టికాహారం పట్టించుకోని జిల్లా అధికారులు

**అన్నమయ్య బ్యూరో ఏప్రిల్ 26సూర్య న్యూస్ :** అంగన్వాడి కేంద్రాలలో ఆయాలే దిక్కుగా మారాయి అంగన్వాడి కేంద్రాల్లో పనిచేసే అంగన్వాడీ టీచర్లు పట్టణాలలో ఉంటూ పల్లె ప్రాంతాలలో ఉన్నటువంటి ఆయాలను కేంద్రాలకు పరిమితం చేసి తాము వచ్చిందే సమయపాలనగా కనబరుస్తూ సెంటర్లను నత్తనడకన నడిపిస్తున్నార న్న విమర్శలు రానే వస్తున్నాయి అంతేకాకుండా చిన్నారులకు అందాల్సిన పోస్టాహారం కూడా అంతంత మాత్రమే అందుతుందని అన్నమయ్య జిల్లాలోని పలు సెంటర్లలో ఈ తంతు కొనసాగుతుండగా ఎక్కువగా వీరబల్లి మండలంలోని సెంటర్లు నత్తనడగనసాగుతున్నట్లు సమాచారం ఎందుకంటే వీరబల్లిమండలం మారుమూల ప్రాంతంలో ఉండడం వలన జిల్లా అధికారులు కూడా పర్యవేక్షణకు వెళ్లేందుకు పెద్దగా ముగ్గు చూడకపోవడంపై అక్కడ పనిచేసే అంగన్వాడి టీచర్లు కూడా వస్తిమయ్య పోతిమయా అంటూ పట్టణాల నుంచి వస్తూ మారుమూల ప్రాంతాల సైతం అంగన్వాడి టీచర్లు సెంటర్లకు సక్రమంగా రావడం లేదని ఆరోపణలు





వస్తున్నాయి ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని అంగన్వాడి సెంటర్ లపై దృష్టి సారించి సంబంధిత అధికారులు పర్యవేక్షణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ సెంటర్ పరిధిలో గల పలువురుకోరుతున్నారు. జిల్లాలోని పలు సెంటర్లలో ఈ తంతు కొనసాగుతుండగా ఎక్కువగా వీరభల్లి మండలంలోని సెంటర్లు నత్తనడగన సాగుతున్నట్లు సమాచారం ఎందుకంటే వీరబల్లి మండలం మారుమూల ప్రాంతంలో ఉండడం వలన జిల్లా అధికారులు కూడా పర్యవేక్షణకు వెళ్లేందుకు పెద్దగా మొగ్గుచూడకపోవడంపై అక్కడ పనిచేసే అంగన్వాడి టీచర్లు కూడా వస్తిమయ్య పోతిమయా అంటూ పట్టణాల నుంచి వస్తూ మారుమూల ప్రాంతాల సైతం అంగన్వాడి టీచర్లు సెంటర్లకు సక్రమంగా రావడం లేదని ఆరోపణలు వస్తున్నాయి ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని అంగన్వాడి సెంటర్ లపై దృష్టి సారించి సంబంధిత అధికారులు పర్యవేక్షణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ సెంటర్ పరిధిలో గల పలువురు కోరుతున్నారు.

## కార్మికుడికి న్యాయం చేయండి

**హిందూపురం ఏప్రిల్ 26సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలోని ఆర్ పి జి టీ రోడ్డులో నూతనంగా నిర్మాణం చేస్తున్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న చిన్న



పిల్లల వైద్యులు అఫ్తాబ్ నూతనంగా నిర్మిస్తున్న ప్రైవేటు ఆసుపత్రి నిర్మాణం కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరాచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్ మేళాపురం కుచెందిన మోహన్ అనే కార్మికుడు నీరు సంపులోకి వదలడానికి వెళ్లడంతో యజమాన్యం నిర్లక్ష్యంతో అక్కడ ఉన్న పెద్ద గుంతలోకి పడటంతో అక్కడి కక్కడే ట్రాక్టర్ డ్రైవర్ మోహన్ కు వెన్నెముక విరిగిపోయింది.ఈ విషయం తెలుసుకున్న బిల్డింగు యజమాని డాక్టర్ అఫ్తాబ్ మరియు బిల్డింగు కాంట్రాక్టర్ హుటాహుటిన హిందూపురం లో ఒక ప్రైవేటు ఆసుపత్రి కి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు వెన్నుపూస విరిగిపోయిందని డ్రైవర్ మోహన్ కుటుంబీకులకు చెప్పకుండా అనంతపురం ఆసుపత్రికి వెళ్ళండి ఏమి కాదు చిన్న గాయం అయింది అని బిల్డింగు యజమాని అఫ్తాబ్ చెప్పగా వారి కుటింబీకులు అనంతపురం ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు స్కానింగ్ తీసిన తరువాత వెన్నెముక విరిగింది అని ఇక్కడ వైద్యం కుదరదు వెంటనే బెంగుళూరుకి వెళ్ళండి అని చెప్పగా ఈ విషయాన్నీ బిల్డింగు యజమాని డాక్టర్ అఫ్తాబ్ కు కాంట్రాక్టు కు మోహన్ కుటుంబ సభ్యులు తెలుపగా సరే మీరు బెంగళూరు ఆసుపత్రిలో తీసుకెళ్లండి ఆసుపత్రి ఖర్చులు మేము బరిస్తాము అని చెప్పడం తో వారు అప్పుచేసి దాదాపుగా ఏడు లక్షలు రూపాయలు ఆరోగ్యం కోసం ఖర్చులు చేసినారు కానీ దాదాపు 4నెలలు కావస్తున్నా ఏమాత్రం సహాయం చేయకుండా మీకు దిక్కు ఉన్నచోట చెప్పుకోపొండి,మీ చేత ఏం అవుతుందో చేసుకుపోండి ఒక్క రూపాయి కూడా ఇవ్వము అనడంతో డ్రైవర్ మోహన్ కుటుంబానికి ఏంచేయాలో దిక్కు తోచగా జైభీమ్ భారత్ పార్టీ జిల్లా అద్యేక్షులు ఊటుకూరు నాగరాజు,ఎం ఎస్ ఫ్ జిల్లా అద్యక్షులు రవికుమార్ తొ మోహన్ కుటింబీకులు ఏడ్చుకుంటూ ఈ విషయాన్నీ తిలియచేయగా మోహన్ కుటుంబాన్ని పరామర్శించి మీ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు మీ వెంటఉంటామని అదేవిదంగా బిల్డింగు యాజమాని డాక్టర్ అఫ్తాబ్,కాంట్రాక్టర్ మోహన్ కుటుంబానికి న్యాయం చేయకపోతే దశలవారీగా ప్రజాసంఘాలకు కలుపుకొని ఉద్యమాలు పోరాడుతామని తెలియజేశారు.

### సత్ఫలితాలు సాధించిన...
## కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థులు

**రైల్వే కోడూరు ఏప్రిల్ 26 సూర్యా న్యూస్:** కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ ఓబులవారిపల్లి (చిన్న ఓరం పాడు) 2024- 2025 సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో 91% మంది ఘన విజయం సాధించారు మొత్తం 35 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 32 మంది ఉత్తీర్ణత సాధించారు మొదటి స్థానంలో పొన్న వైష్ణవి 553/600, ద్వితీయ స్థానంలో సి అనూష 543/600,తృతీయ స్థానం లో 534/600 జి విష్ణువర్ధని మరియు పి లక్ష్మీ ప్రసన్న లు నిలిచారు.అలాగే 500 మార్కులుకు కు పైగా విజయం సాధించిన విద్యార్థులు టీ భావన శ్రీ(530), డి ఆశ(526) , డి మమత శ్రీ (503), బి హర్షశ్రీ (510) ఈ సందర్భంగా మంచి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను చరవాణి ద్వారా మండల అభివృద్ధి అధికారి మల్ రెడ్డి మరియు ఉపాధ్యాయునిలు వారిని అభినందించారు. మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉగ్రవాదం నశించాలి
## మానవత్వం వర్ధిల్లాలి

**చింతలపూడి ఏప్రిల్ 26 సూర్య న్యూస్** జమ్మూ కాశ్మీరులో అనంతనాగ్ జిల్లా పెహల్గాం పర్యాటక ప్రాంతంలో యాత్రికులపై ఉగ్రవాద మూకలు తుపాకుల కాల్పులు జరిపి 26,



మంది పర్యాటకులను కిరాతకంగా కాల్చి చంపడాన్ని నిరసిస్తూ చంపబడిన వార్కి నివాళులర్పిస్తూ ప్రజా సంఘాల కార్యాలయం నుండి బోసు బొమ్మ సెంటర్ వరకు ప్రదర్శన చేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్, ఆశా వర్కర్స్ యూనియన్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు కే దామోదర్, ప్రేమ్, బుచ్చిబాబు, సిఐటియు నాయకులు సూర్యకుమార్ , అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు నాయకులు సరోజిని,మాణిక్యం, సరళ, ఔట్సోర్సింగ్ నాయకులు ఎన్. అశోక్, , ఆశ సరళ, పాండురంగారావు, సిఐటియు నాయకులు నత్త వెంకటేశ్వరరావు, ఎం. బాల రాజు, ధర్మారావు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


## మొదలైంది క్యాంపెనింగ్ వేట...!


### పిల్లలను మా స్కూల్లో చేర్పించండి

### వేసవి సెలవుల్లో సైతం ప్రైవేట్ విద్యాసంస్థలకు చేతినిండా పని...ఎర్రటి ఎండల్లో స్కూల్ పిల్లల కోసం వెతుకులాట

### మొదట అడుక్కుంటారు, తర్వాత అడుక్కునేట్టు చేస్తారు..బుద్ధ విగ్రహాల్లా చూస్తూ ఉండిపోతున్న విద్యాశాఖ అధికారులు

**పినపాక ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** ప్రైవేటు,ప్రభుత్వ పాఠశాలలకు వేసవి సెలవులు ప్రభుత్వం ఇవ్వగానే ప్రైవేట్, కార్పొరేట్ స్థాయి విద్యాసంస్థల యాజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు చేతినిండా పని ఇచ్చి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ,(క్యాంపెనింగ్ ) ప్రచారం పేరుతో వీధివీధిలో తిరుగుతూ కొత్తగా పిల్లలను చేర్చుకోవడంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి తమ స్కూల్లో మీ పిల్లలను చేర్పించండి గత మూడు సంవత్సరాలుగా మా స్కూల్లో జిల్లా, రాష్ట్రస్థాయిలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంతో విద్యార్థులు ర్యాంకులు సాధిస్తున్నారని , అంటూ అడుక్కోవడం మనం నిత్యం చూస్తూనే ఉంటాం. అంతేకాదు మా స్కూల్లో కంప్యూటర్ క్లాసులు, సెంట్రల్ సిలబస్ లు మీ పిల్లలకు అందిస్తామని నమ్మబలికించి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పుకునేట్లు చేస్తారు. ఆ తర్వాత షరామామూలే, పొరపాటున ఇంటి వద్దకు వచ్చినటువంటి ప్రైవేట్ స్కూల్ సిబ్బంది మాటలు నమ్మి పిల్లలను చేర్పించారా, అంతే గుప్పిట్లో చిక్కినట్లే.అదేంటని అనుకుంటున్నారా మొదట వారు మీ పిల్లలను స్కూల్లో చేర్పించండి అంటూ అడుక్కుంటారు, తర్వాత స్కూల్ ఫీజులు కట్టలేని పరిస్థితిలో, మిమ్మల్ని ఇతరుల దగ్గర డబ్బులు అప్పులు చేసే విధంగా అడుక్కునేట్టు చేస్తారు, అంతేకాదు స్కూల్లో మీ పిల్లల్ని జాయిన్ చేసినాక ఇక






మొదలవుతుంది.విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ ఇక్కడే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోటుబుక్కులు, టైలు, షూస్, మరియు ఇతర సమగ్రి కొనాలని నిబంధన పెట్టి అదనంగా ఫీజు వసూలు చేస్తుంటారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పాటించాల్సిన నియమ నిబంధనలను ఏ మాత్రం పాటించకుండా విచ్చలవిడిగా విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థులు కట్టిన ఫీజులకు కూడా సరైన సౌకర్యాలు కల్పించకుండా పాఠశాలల నిర్వహిస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు ఫుల్ సౌకర్యాలు నిల్ అనే మాదిరిగా తయారైనాయి. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు బుద్ధ విగ్రహాలుగా ఉండకుండా, ప్రైవేటు విద్యా సంస్థల దోపిడీలను కట్టడి చేసి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే స్కూళ్లను సీజ్ చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం

# పకడ్బందీగా అమలు చేయండి

: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఏప్రిల్ 26సూర్య న్యూస్** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంలో నిర్దేశించిన అంశాలను పకడ్బందీగా అమలు చేస్తూ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై



పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. నిషేదిత చట్టంలోని నిబంధనల మేరకు స్కాన్ సెంటర్లు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవన్నారు. లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా లేదా ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం ఫ్లెక్సీల బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కొత్త స్కాన్ సెంటర్స్ తప్పనిసరిగా జిల్లా కమిటీ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి 5 సంవత్సరాలకు రెన్యూవల్ నిమిత్తం నెల రోజుల ముందే అప్లై చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెన్యువల్ కు వచ్చే స్కానింగ్ కేంద్రాలు హైపవర్ మిషన్ వాడాలని లేనిపక్షంలో రెన్యువల్ నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై స్త్రీ శిశు సంక్షేమం, మహిళా సంఘాలు, పోలీస్ వారి సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో లింగానిర్ధారణ పరీక్షలు జరగకుండా పోలీసు అధికారులతో వైద్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ క్రింద ప్రజలకు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించకుండా నగదు వసూలు చేసినట్లు 8 ఆసుపత్రుల్లో 33 ఫిర్యాదులు నమోదు అయ్యాయని వారికి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓను ఆదేశించారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టుల భర్తీ కోసం డిఓ లేఖను సిద్ధం చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓను ఆదేశించారు. చట్ట వ్యతిరేకంగా పరీక్షలు చేసిన వైద్యులుకు మొదటి సారి తప్పుకు 10 వేలు జరిమానా, 3 సంవత్సరాల జైలు శిక్ష, రెండవ సారి తప్పు చేస్తే 50వేలు, 5 సంవత్సరాల జైలు శిక్ష ఉంటుందన్నారు. మూడవ సారి అదే తప్పు చేస్తే వైద్యుల పేర్లు కౌన్సిల్ నుండి పేరు తొలగించడం జరుగుతుందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలకు ప్రోత్సహించే వారికీ 3 సంవత్సరాల జైలు మరియు 50 వేలు జరిమానా, రెండవ ధపాకు 5 సంవత్సరాలు జైలు మరియు లక్ష రూపాయలు జరిమానా విధించబడుననే అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ స్కానింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, సిఐ సూర్య మౌళి, మదర్ సొసైటీ %చీ+ా% రామారావు, ఇంచార్జ్ %ణజనూ% డా. ఓ. లలిత, ఎన్టీఆర్ వేద సేవ కోఆర్డినేటర్ డా. రూపేంద్ర నాథ్ రెడ్డి, ఇంచార్జ్ డెమో కె రవీంద్ర నాయక్, జిల్లా మానిటరింగ్ అధికారి సుమలత, వంశీ పాల్గొన్నారు.

## కల్లూరు పాఠశాలలో...

# విద్యా బోధనా లోపమా...?

### పాఠశాలను చూసుకుంటున్న హెడ్ మాస్టర్ నిర్లక్ష్యమా..?

### ఫెయిల్ కావడం విద్యార్థులకు శాపమా..!


**సూళ్లూరుపేట ఏప్రిల్ 26 సూర్య న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం విద్యా బోధనలో కార్పొరేట్ విద్యకు దీటుగా సర్కారు బడుల్లో ఉత్తమ బోధన అందిస్తామని చెబుతున్న అధికారుల



మాటలు నేడు విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో నిరూపణ అయింది. తిరుపతి జిల్లా, దొరవారిసత్రం మండల పరిధిలోని కల్లూరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల ఫలితాలు చూస్తే అక్కడ బోధన ఏ విధంగా సాగుతుందన్న సంగతి బట్టబయలవు తోంది. కన్న బిడ్డలపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులు, చదువులో ముందుకు సాగడానికి మొదట మెట్టు అయిన పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత చెంది, కాలేజీలో చేరాలనుకుంటున్న విద్యార్థులు ఉత్తీర్ణత చెందలేక కొందరి పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. హై స్కూల్ లో 36 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు కు హాజరు కాగా11 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు. 24 మంది బాలురలో 9 మంది,12 గురు బాలికల్లో ఇద్దరు మాత్రమే కళాశాల విద్యకు అర్హత సాధించారు. ఏదాది చదివిన చదు వంత వృధా అయిపోయిందని విద్యార్థులపై కన్నవారి ఒత్తిడి తెస్తున్నారు. ఉన్నత పాఠశాలలో విద్యా బోధన లోపమా! సంగ్రహించడంలో విద్యార్థుల నిర్లక్ష్యమా అన్న కారణాలు ఏమిటన్నది ప్రశ్నించుకుంటున్నారు. ప్రతి ఉపాధ్యాయునికి ప్రభుత్వం వేలకు- వేల జీతాలు సమర్పిస్తుంటే విద్యార్థులు ఎందుకు ఉత్తీర్ణత చెందలేకపోతున్నారన్న ప్రశ్నలు పుడుతున్నాయి. మండల స్థాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలన్నిటిలోనూ కల్లూరు హైస్కూల్ ఫలితాలు చూసిన వారంతా ప్రధానోపాధ్యాయుని పనితీరు బాగాలేదని, బోధన సిబ్బందిలోని లోపాలు, నిర్లక్ష్య ధోరణి బోధనలతో విద్యార్థుల బంగారు భవిష్యత్తు పునాదిలోనే నాశనమైందని పంచాయతీ నుండి, మండలం వరకు చర్చించుకుంటు న్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టి పెట్టి బోధన సిబ్బంది తీరును సరి చేయకుంటే నిరుపేద పిల్లలు సైతం, సర్కారు బడులను వీడి కార్పొరేట్ చదువుల వైపు పరుగులు పెట్టే అవకాశం లేకపోలేదు. నేడు నిరుపేద తల్లిదండ్రులు సైతం ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్య అందుతుందనుకున్నా మా పిల్లలకు చదువులో ముందుకు సాగే అవకాశం లేకుండా పోయిందని, నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. లోపాలు సరిదిద్ది చక్కబెట్టలేని పరిస్థితితో ప్రభుత్వ బడులలో చేరడం మానేయడంతో, ఖాళీ అయ్యే పరిస్థితి కూడా వచ్చే అవకాశం ఉంది. లోపాలు గుర్తించాలి, ఆయా సబ్జెక్టులలో ఫెయిల్ అవ్వడానికి కారణాలు నిశితంగా పరిశీలించాలి. దీనిపై ప్రభుత్వం నిఘా పెట్టి సరైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, పలువురు తల్లిదండ్రుల అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### మండల వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులుగా కొలిశెట్టి నాగేశ్వరరావు

**తాళ్లపూడి ఏప్రిల్ 26 సూర్య న్యూస్ :** వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ బొత్స సత్య నారాయణ , జిల్లా



అధ్యక్షులు చెల్లి బోయిన వేణుగోపా లకృష్ణ ,కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ తలా వెంకటరావు, పార్లమెంటు ఇంచార్జి డా"గూడూరి శ్రీనివాస్,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు జక్కం పూడి రాజా ఆశీస్సులతో తాళ్లపూడి మండలం అధ్యక్షులుగా కొలిశెట్టి నాగేశ్వరరావు నియమితులైన సందర్భంగా రావురుపాడు అయన స్వగృహం లో కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన తూర్పు గోదావరి జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ, పెద్దేవం గ్రామ సర్పంచ్ తిరిపిరెడ్డి వెంకటరావు,కాపు సంఘం అధ్యక్షుడు నామ ప్రకాశం,వైఎస్ఆర్సిపి నాయకులు చాముకూరి సత్యనారాయణ, యండపల్లి వీర వెంకట సత్యనారాయణ,బట్టు సుబ్బారావు, రావురుపాడు గ్రామ కమిటీ అధ్యక్షులు కొలిశెట్టి రాంబాబు మొదలగు వాళ్ళున్నారు

## ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల పైన....

# చర్యలు తీసుకోవాలి : పిడిఎస్‌యూ

**హిందూపురం ఏప్రిల్ 26సూర్య న్యూస్** నారాయణ శ్రీ చైతన్య భాష్యం పాఠశాలలో ప్రభుత్వం నిబంధనలు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు నోటుబుక్కులు యూనిఫామ్ ఇతర సామాగ్రి అమ్ముతున్న గదిని సీజ్ చేయాలి పట్టణంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ గంగప్పకి వినతిపత్రం అంద చేసిన పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు,ముందస్తు అడ్మిషన్ లు చేస్తున్నా నారాయణ, చైతన్య, భాష్యం పాఠశాల ల పై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా విచ్చలవిడిగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహిస్తున్న కార్పొరేట్ నారాయణ, శ్రీ చైతన్య,భాష్యం పాఠశాలల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, పై పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ ఇక్కడే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోటుబుక్కులు, టైలు, షూస్, మరియు ఇతర సమాగ్రి కొనాలని నిబంధన పెట్టి అదనంగా ఈ రూపంలో కూడా



ఫీజు వసూలు చేస్తున్నారు. సంవత్సరం పూర్తి కాకముందే ఇవన్నీ కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి వేధిస్తున్నారు అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పాటించాల్సిన నియమ నిబంధనలను కూడా ఏ మాత్రం పాటించకుండా విచ్చలవిడిగా విద్యను వ్యాపారం చేస్తూ విద్యార్థులు కట్టిన ఫీజులకు కూడా సరైన సౌకర్యాలు కల్పించకుండా పాఠశాలల నిర్వహణ చేస్తున్నారన్నారు ఈ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు ఫుల్ సౌకర్యాలు నిల్ మాదిరిగా తయారైనా యి అని అన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ఆ పాఠశాలను పరిశీలన చేసి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే పాఠశాలలను సీజ్ చేయాలని పి డి ఎస్ యూ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి, పి డి ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షులు హర్ష కుమార్, పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి భగత్, పి డి ఎస్ యూ పట్టణ నాయకులు లిఖిత్, విక్రమ్, రోహిత్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

## శ్రీశైల క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటకరంగ అభివృద్ధికి

# నివేదికలు ఇవ్వండి

### శ్రీశైలక్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ఏప్రిల్ 26 సూర్య న్యూస్** శ్రీశైల మహా క్షేత్రాన్ని, క్షేత్ర పరిసరాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకపరంగా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం





చేస్తున్నామని అందుకు అవసరమయ్యే డాక్యుమెంట్లు, సర్వే నంబర్ల వారీగా విస్తీర్ణ వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో శ్రీశైలం క్షేత్ర అభివృద్ధిపై జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిఆర్ఓ రాము నాయక్, డీఎఫ్ఓ సాయిబాబా, శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, ఇరిగేషన్ ఎస్ఈ శివప్రసాద్ రెడ్డి, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, ఏపీటీడీసీ డివిఎం లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ శ్రీశైల దివ్య క్షేత్రంతోపాటు చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకపరంగా, అహ్లాదకరంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని ఇందుకు అవసరమయ్యే డాక్యుమెంట్లు, సర్వే నంబర్ల వారీగా విస్తీర్ణ వివరాలు ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీశైలానికి వచ్చే భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనానంతరం మూడు రోజులపాటు శ్రీశైలం ప్రాంతంలోనే ఉండి పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రకృతి అందాలను దర్శించేందుకు వీలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. శ్రీశైలం వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతి, క్యూలైన్స్, రవాణా, పార్కింగ్ ఇతర మౌలిక సదుపాయాలు తదితర 9 రకాల కాన్సెప్ట్ లతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగానే సున్నిపెంట ప్రాంతంలో గుర్తించిన 178 ఎకరాల రెవెన్యూ భూముల్లో 50 ఎకరాలు పర్యాటక శాఖకు కేటాయించేందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. గతంలో ఇరిగేషన్ కు సంబంధించిన 1468.52 ఎకరాల ఇరిగేషన్ భూముల్లో 719 ఎకరాలు వివిధ శాఖలకు కేటాయించడం జరిగిందన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**జగ్గయ్యపేట ఏప్రిల్26 సూర్య న్యూస్ :** మండలంలోని బండి పాలెం గ్రామంలో జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండపు దశరథ జనార్దన్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శంకర్ నేత్రాల యం విజయవాడ



కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి శ్రీకాంత్ ఆర్థోపెడిక్ నిపుణులు, డాక్టర్ కృష్ణ చైతన్య జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్ డాక్టర్లు సంయు క్తంగా నిర్వహించిన శిబిరంలో 236 మంది కి పరీక్షలు చేయగా వారిలో కంటి పరీక్షలు చేసిన వారి లో 87 మంది శు క్లములు ఉన్నవారు, 90 మందికి కళ్ళజోడుల అవసరమైన వారుగా నిపుణులు గుర్తించినారు.త్వరలో వారికి ఫౌండేషన్ సహకారంతో ఆపరేషన్లు చేయడానికి ఏర్పాట్లు జరుగుచున్నది, కళ్లజోడులు అవసరమైన వారికి త్వరలో కళ్లజోళ్లు ఇస్తారు.అలాగే జనరల్ మెడిసిన్ విభాగంలో105 మందికి అధికంగా బీపీ షుగర్లు ఉన్నవారికి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది, మోకాళ్ళు, కీళ్ళ నొప్పులు ఉన్నవారికి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు నెట్టెం శివరాం,వైవిఎస్ రెడ్డి,జయప్రద ఫౌండేషన్ కోఆర్డినేటర్ కట్టా వెంకట నరసింహారావు ఫౌండేషన్ సభ్యులు రఘురాం చౌదరి, గ్రామ సర్పంచ్ నెమలి ఎలిశమ్మ,, మాజీ సర్పంచ్ పెంటెల కోటేశ్వరరావు (పూర్ణ) , అడుసుమల్లి ప్రభాకర్ , కాసరగడ్డ జనార్దన్ , గ్రామ పార్టీ అధ్యక్షులు ఎన్నమూరి రమేష్ ,తాటి రామారావు, అడుసుమల్లి పిచ్చయ్య, స్వామి, రవి, కాసర్గడ్డ వెంకటేశ్వరరావు గ్రామ ఆశ వర్కర్లు, గ్రామ వైద్య సిబ్బంది, తదితరులు అందరూ ఈ శిబిరంలో పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురుకి గాయాలు

**తాళ్లపూడి ఏప్రిల్ 26 సూర్య న్యూస్ :** కొవ్వూరు నియోజకవర్గంలో ఉన్న తాళ్ల పూడిలో శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ సందర్భంగా రెండు మోటార్ బైకులు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో



ఇరువురుకి గాయాలైనవి ఈ సందర్భంగా ప్రమాద జరిగిన సమీపంలో ఉన్న స్థానికులు గాయపడిన ఇరువురిని 108 లో చికిత్స నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఈ సందర్భముగా పోలీసులకు సమాచారము అందించగ పోలీసులు ప్రమాద స్థలాన్నికి చేరుకుని పరిశీలించగా గాయపడిన వారి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు

# భావితరాలకు మార్గదర్శకులు కావాలి

### పదవ తరగతిలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు ఏప్రిల్ 26సూర్య న్యూస్ :** విద్యార్థులు కష్టపడి చదువుకుని, ఉన్నత స్థానాలకు చేరుకుని, భావితరాలకు మార్గదర్శకులు కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆకాంక్షించారు. శనివారం ఉదయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో కర్నూలు జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల 17 మంది విద్యార్థులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సన్మానించారు. ఇందులో 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించిన విద్యార్థులు 7మంది ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సంవత్సరం పదవ తరగతిలోని విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు కావాలని ప్రత్యేకంగా కృషి చేశామని, అందు కోసం తీసుకున్న చర్యల వల్ల ఉత్తీర్ణత శాతం పెరిగిందని తెలిపారు. కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు 2,700, హిందీ పండిట్ ఉపాధ్యాయుల ఖాళీల సంఖ్య 375 ఉన్నాయని, వీటితో పాటు వలసల సమస్య ఉండడం వల్ల ఉత్తీర్ణత శాతంలో వెనుకబడడం జరుగుతోందన్నారు. ..అయినప్పటికీ గత నాలుగు సంవత్సరాల తో పోల్చి చూస్తే ఈ సంవత్సరం 3% విద్యార్థులు అంటే 1,000 మంది విద్యార్థులు అధికంగా ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ తెలిపారు. ..జిల్లాలో 66 శాతం ఉత్తీర్ణత సాధించామని, ఉత్తీర్ణత సాధించిన అందరు విద్యార్థులకు కలెక్టర్ శు భాకాంక్షలు తెలిపారు. పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత కావడం కెరీర్ లో మొదటి అడుగు అని, విద్యార్థులు క్రమశిక్షణతో, కష్టపడి పై చదువుల పట్ల శ్రద్ధ వహించాలని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా సంస్కారంతో ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. ఎన్ని ఆస్తులు నుండి మీరు చదువు...సంస్కారమే ముఖ్యమని, ఇప్పటి నుండి మీరు ఏకాగ్రతతో చదువులు కొనసాగించాలని, పక్కదారులకు వెళ్లకూడదని, తల్లిదండ్రులు కూడా వీరిని గమనిస్తూ సూచనలు చేస్తూ వీరి భవిష్యత్తు ను తీర్చిదిద్దాలని కలెక్టర్



కోరారు. పదవ తరగతి తర్వాత విద్యార్థులకు మంచి కెరీర్ ను ఎంచుకునేందుకు వీలుగా, పోటీ పరీక్షల్లో పాల్గొనడానికి

విద్యార్థులు 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించి జిల్లాను అగ్రభాగాన నిలిపారని తెలియజేశారు.



గురుకుల పాఠశాలల కోఆర్డినేటర్ శ్రీదేవి, జిల్లా అవినీతి నిరోధక శాఖ డిఎస్పి కృష్ణారెడ్డి మరియు పోటీ పరీక్షల



"నైపుణ్య " అన్న పేరుతో హైదరాబాద్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ వారి ద్వారా 2 నెలల ఉచితంగా శిక్షణా తరగతులు ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. ఈ తరగతులను మనబడి కర్నూలు యూట్యూబ్ ఛానెల్ ద్వారా కూడా వీక్షించవచ్చని తెలిపారు. కష్టపడి మార్కులు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను అందరిని సన్మానించి గ్రూప్ ఫోటో తీసుకున్నారు. అంతకుముందు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ...జిల్లాలో 7 మంది నిర్మాతకుడు గణేష్ విద్యార్థులకు భవిష్యత్తులో ఏ విధంగా సమాజానికి ఉపయోగపడే విధంగా వ్యవహరించాలని, ఏ విధమైన వ్యవహారం తో ఉండాలని, ఏ విధంగా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్న విషయాలను తెలియజేసి విద్యార్థులకు మార్గదర్శనం చేశారు . ఈ కార్యక్రమంలో డిఈఓ శామ్యూల్ పాల్, జిల్లా బి.సి. వెల్ఫేర్ అధికారి ప్రసూన, అవినీతి నిరోధక శాఖ డిఎస్పి కృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలల కోఆర్డినేటర్ శ్రీదేవి , వెల్దుర్తి బిసి వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపల్ సబీనా, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్ లు అధ్యాపకులు హాజరయ్యారు.

సూర్య
ఆదివారం 27 ఏప్రిల్, 2025

## బాబు పాలనలో వ్యవస్థలు విధ్వంసం

**జగ్గయ్యపేట నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి తన్నీరు**

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్26 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎప్పటికప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని వైసీపీ జగయ్యపేట నియోజక వర్గ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు



విమర్శించారు. శనివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రతి రోజూ ఏదో ఒక సెన్సేషన్ క్రియేట్ చేసి దాన్నుంచి టాపిక్ డైవర్షన్ చేయడం చంద్రబాబుకు పరిపాటిగా మారింది. సంక్షేమ పథకాల గురించి అడిగితే వారిపై దాడి చేసి గొడవకు దిగి తప్పుడు కేసులు బనాయిస్తారని అన్నారు. ఊరుపేరు లేని కంపెనీలకు భూములు కేటాయించి వాటిని కమీషన్ల రూపంలో కొట్టేయడం చంద్రబాబు నాయుడుకు మొదట్నుంచి ఉన్న అలవాటని అన్నారు. రైతుకు అందాల్సిన సహాయం ఇంతవరకు అందక మరోపక్క గిట్టుబాటు ధరలు లేక రైతులు రోడ్డున పడ్డారు. రాష్ట్రంలో ఏ మూలన ఏ విషయం తీసుకున్నా సరే గందరగోళంగా ఉంది పాలనపై దృష్టి లేదు, రెడ్ బుక్కు రాజ్యాంగమే ఒక పాలనగా వ్యవహరిస్తున్నారు. వ్యవస్థలు పూర్తిగా అధ్వాన్నమైన పరిస్థితుల్లో నీరుగారి పోయాయని అన్నారు. 12 నెలల కాలంలో జరిగిందేమిటంటే 4 లక్షల పెన్షన్లు ఊడగొట్టారు. ఏ గ్రామంలో చూసినా బెల్టుషాపులు గుడి, బడి పక్కనే కనిపిస్తున్నాయి. ఇసుక వైసీపీ హయాంలోకన్నా రెండింతలు రేటుకు అమ్ముతున్నారు. మట్టి, మైనింగ్ నాకింత నీకింత అని దోచుకుని తింటున్న పరిస్థితి రాష్ట్ర మంతా కనిపిస్తుంది. ఎన్నికల ముందు కరెంటు ఛార్జీలు పెంచను పెంచను పెంచను అంటూ ఊదరకొట్టి, అధికారంలోకి రాగానే పెంచారు. సూపర్ –6 అమలు చేయట్లేదని తన్నీరు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

### మండలంలో ప్రజా సమస్యలు,మట్టి,ఇసుక మాఫియాపై

## చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన ప్రెస్ క్లబ్ సభ్యులు**

**మహబూబాబాద్ ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** మండలంలో గత కొన్ని రోజులుగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో మండల ప్రజలు పడుతున్న అవస్థలను అలాగే మండల



ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యల గురించి అలాగే ప్రభుత్వం ఇసుక,మట్టి అక్రమ రవాణా మాఫియాను ఆపడానికి ప్రత్యేక కార్యచరణ తీసుకున్న నేపథ్యంలో బయ్యారం,గార్ల,కొరవి సరిహద్దు మండలాల్లో ప్రవహిస్తున్న పాకాల వాగులో ఇసుక అక్రమ రవాణ పై ప్రత్యేకించి బయ్యారం మండలం లో జరుగుతున్న ఇసుక, మట్టి అక్రమ రవాణా కు సంబంధిత శాఖల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా చోరీ జరుగుతున్న వాటిపై ప్రెస్ క్లబ్ నమ్మదగిన సమాచారం ప్రకారం ఆయా ప్రాంతాలను పరిశీలించి నిఘా వేసి సంబంధిత శాఖ అధికారులకు జరుగుతున్న అక్రమాలపై సమాచారం ఇచ్చి, ఈ అక్రమాలను నిలువరించడానికి మీడియా పరంగా ప్రభుత్వ సొమ్ము వృధా కాకూడదనే ఉద్దేశంతో వార్త కథనాలు రాస్తే కొంతమంది పనిగట్టుకొని మీడియా ముసుగులో ఈ కథనాలు రాసిన వారిపై సోషల్ మీడియా లో వాస్తవాలను పక్కనపెట్టి వారికి అనుగుణంగా మండల ప్రజలను మభ్యపెట్టేలా పోస్టులు చేసి, లేని కుల ఉద్వేశాలను రెచ్చగొట్టి ప్రెస్ క్లబ్ సభ్యులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా దాడులు చేసే ప్రయత్నం కొనసాగుతున్న నేపథ్యంలో గత నాలుగు రోజుల కాలంలో మండల పరిధిలో ఉన్న సోలెం వారి కుంటలో, మండల వ్యాప్తంగా ఉన్న చిన్న చెరువులలో, కుంటలలో మట్టిని జెసిబి యంత్రాలతో తరలిస్తూ క్యాష్ చేసుకుంటూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఉన్న సంఘటనలపై,గత నాలుగు రోజులుగా పలు పత్రికలలో కథనాలు వస్తున్నా, అధికారులు స్పందించడం లేదని బయ్యారం మండల కేంద్రంలో భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సు సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న కోదండ రామ చంద్ర స్వామి ఫంక్షన్ హాలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కి బయ్యారం ప్రెస్ క్లబ్ (348/2021), అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి, క్లబ్ సభ్యులు కలిసి వివరించి,ఫిర్యాదు చేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, మండలంలో మట్టి,ఇసుక మాఫియా పై విచారణ జరిపి దోషులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు అధ్యక్షులు మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పి సి డబ్ల్యూ రిపోర్టర్ కపిల్, దిశా రిపోర్టర్ ఇంద్రారెడ్డి,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

### జేఈఈ మెయిన్స్ సీనియర్ జూనియర్ ఇంటర్ ఫలితాలలో

## శ్రీ సుధా జూనియర్ కాలేజ్ విద్యార్థుల ప్రభంజనం

**డోన్ ఏప్రిల్ 26 సూర్య న్యూస్** పట్టణానికి చెందిన శ్రీ సుధా జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఫలితాలలో సీనియర్ ఎంపీసీ విభాగంలో రాయల్ ఏక్షిత




1000/987 మార్కులు, సీరియస్ బైపీసీ విభాగంలో ఎస్.శైలజ 1000/987 మార్కులు, జూనియర్ ఎమ్పీసీ విభాగంలో వై.రాహుల్ 470/466,జూనియర్ బైపీసీ విభాగంలో ఎస్.మొయిన కౌసర్ 440/435 మార్కులు సాధించాలని వారితోపాటు కొంతమంది విద్యార్థి విద్యార్థులు టాప్ మార్కులు సాధించి డోన్ పట్టణంలోని అన్ని కళాశాల కన్నా అత్యధిక మార్కులు సాధించి అగ్రగామిగా నిలిస్తూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రభంజనం సృష్టించారని అలాగే జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ఏ.నాగచైత 98.08%, సి. మనోజ్96.7%, యక్షిత రాయల్96.22%,ఈ.అరవింద్ 91.59%, కళ్యాణ్ రామ్ 90. 66%, రామ్ చరణ్ నాయక్ 90.06%,మార్కులుసాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని కళాశాల ప్రిన్సిపల్ యోగానంద రెడ్డి, కళాశాల కరస్పాండెంట్ శ్రీరాములు తెలిపారు.

## ఉచిత ఇంటర్ విద్య

**హిందూపురం ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** పదవ తరగతిలో 500 పైన మార్కులు సాధించిన విద్యార్థులకు ఉచిత ఇంటర్ విద్య అందించేందుకు శ్రీ చిన్మయి సేవ ట్రస్ట్ తరఫున టాలెంట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఎస్. వెంకట్ ఒక ప్రకటనలో తెలిపారు, అంతేకాక ప్రథమ, ద్వితీయ ,తృతీయ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు నగదు ప్రోత్సకాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు ,కావున ఆసక్తిగల విద్యార్థులు కింది ఫోన్ నెంబర్లుకు సంప్రదించాలని అయన కోరారు. 7013721155,7416054685 .ఈ పరీక్షను పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాలలో మే 1,2,3 తేదీలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల మధ్యలో ఉంటుందని పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఆధార్ కార్డు, పదవ తరగతి మార్కుల జాబితాను తీసుకురావాలని తెలిపారు. ఈ సదవకాశాన్ని హిందూపురం నియోజకవర్గం లోని పదవ తరగతిలో 500 పైన మార్కు సాధించిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

### కె.ఎస్.ఎన్ డిగ్రీ విద్యార్థులపై ఎలుకలు దాడి ఘటన మీద...

# చర్యలు తీసుకోవాలి :YSRSU

**అనంతపురం KSN డిగ్రీ కాలేజ్ హాస్టల్లో దారుణం**

**ఎలుకలు కరవడంతో పదిమంది విద్యార్థులకు గాయాలు...కూటమి ప్రభుత్వం విద్యార్థుల మీద కపట ప్రేమ**

**కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం ...కళాశాల హాస్టల్ చుట్టూ అపరిశుభ్ర వాతావరణమే కారణం**

**అనంతపురం ఏప్రిల్ 26సూర్య న్యూస్ :** పట్టణంలోని ఆర్టీవో కార్యాలయం పక్కన ఉన్నటువంటి కె.స్.న్ ప్రభుత్వ బాలికల



కళాశాలలో గల వసతిగృహంలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలపై ఎలుకలు వచ్చి కరచిన ఘటనపైన వైయస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవితో పాటు కళాశాలలోకి వెళ్లి విద్యార్థులతో యాజమాన్యంతో మాట్లాడారు ఘటన గురించి విచారించారు అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యార్థుల మీద కపట ప్రేమ చూపిస్తుందని కనీస స్పందన లేకుండా విద్యార్థుల మీద కక్ష సాధిస్తుందని ప్రభుత్వ విద్య మీద నిర్లక్ష్య ధోరణి వహిస్తుందని గతంలో కూడా ఇదే కళాశాలలో ఆహార నాణ్యత సరిగా లేదని విద్యార్థినీలు,విద్యార్థి సంఘాలు ఆందోళన చేసిన మాట మరవకముందే మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నిద్రపోతున్న సమయంలో పదిమందికి ఎలకలు కరవడం ఏంటి అని పారిశుద్యం కూడా సరిగా చూసుకోలేని పరిస్థితులలో కూటమి ప్రభుత్వం ఉన్నదని కనీస స్పందన కూడా లేకుండా స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కలెక్టర్ గారు ఉండడం దేనికి సంకేతమని కళాశాల వసతిగృహం సంఘటన మీద ఒక కమిటీ ఏర్పాటు చేసి



విద్యార్థులకి మరొక్కసారి పాములు, ఎలుకల దాడి లేకుండా భారోసా ఇవ్వాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు వారు మాట్లాడుతూ ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్యను సర్వనాశనం చేసే దిశగా కూటమి ప్రభుత్వం చూస్తున్నదని ఆరోపించారు, చదువుతున్న విద్యార్థినిలకు, చిన్న పిల్లలకి రాష్ట్రంలో రక్షణ కరువైందని విద్యాశాఖ మంత్రిగా ఉన్నటువంటి నారా లోకేష్ గారు సంస్కరణలు తెస్తానంటుంటే గత ప్రభుత్వం చేసిన విద్యాభివృద్ధితో పోటీ పడుతుందనుకున్నాము గాని ప్రభుత్వ విద్యను పేదలకు దూరం చేసే కుట్ర చేస్తున్నారు అని ఇప్పుడు అర్థమవుతుందని కొన్ని రోజుల్లో డిగ్రీ పరీక్షలు మొదలవుతున్న తరుణంలో ఈ విధంగా విద్యార్థులను ఎలుకలు కొరకడం ఏంటని వారు పరీక్షలు ఎలా రాయాలని వసతిదీవెన లేక విద్యార్థులు వారి తల్లితండ్రులు ఆర్థిక భారం మోస్తున్నారని కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు గత ప్రభుత్వంలో విద్యార్థులకి శానిటరీ పాడ్స్,మధ్యాహ్న భోజనం నుంచి వారి యొక్క ఆరోగ్య విషయం వరకు ఖచ్చితమైన పర్యవేక్షణ ఉంటూ విద్యా దీవెన మరియు వసతిదీవెన లాంటి పథకాలతో విద్యార్థులకు అండగా నిలిచిన



సందర్భం ఉండేదని మరి ఈ ప్రభుత్వంలో ఆలా లేదు అని విద్యా ఉన్నవాడికి అందె ద్రాక్షలా మార్చే సంకల్పం మంత్రి నారా లోకేష్ కి ఉన్నదని ఆరోపించారు ఇలాంటి ఘటనలు జరుగుతున్న కళాశాల వారి బాధ్యతారహితమైన నిర్లక్ష్యం ఉందని వారి మీద కమీషనర్ లేదా ఆర్ జె డి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు విద్యార్థి విభాగం,మహిళావిభాగం నగర అధ్యక్షులు కైలాస్, చంద్రలేఖ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ లేదని ముఖ్యంగా విద్యార్థినిల మాన ప్రాణాలకి రక్షణ లేకుండా పోయింది అని అనంతపురం విద్యార్థులపై ఎలుకల దాడి జరిగింది అంటే కూటమి ప్రభుత్వం విద్యార్థుల మీద నిర్లక్ష్య వైఖరి అర్థం అవుతుందని నారా లోకేష్ విద్యా వ్యవస్థ మీద పూర్తిగా పట్టు తప్పారని వ్యాఖ్యానించారు కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి నాయకులు వెంకట్, రాహుల్ రెడ్డి, నవాజ్, బాలు, రాంభూపాల్ రెడ్డి, సూర్య,గంగ శివుడు,రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ముమ్మరంగా వాహన..

## తనిఖీలు చేపట్టిన పోలీసులు

**జగ్గయ్యపేట ఏప్రిల్26 సూర్య న్యూస్ :** జాతీయరహదారిపై చిల్లకల్లు పోలీసు వారు టోల్ గేట్ వద్ద శనివారం ముమ్మర తనిఖీలు చేపట్టారు. ప్రతి వాహనాన్ని ఆపి వాహనాలను



క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. చిల్లకల్లు యస్ఐ సూర్య శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జగ్గయ్యపేట పట్టణంలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది జాతీయ రహదారి నుంచి జగ్గయ్యపేట పట్టణంలోకి విచ్చేసే అండర్ బైపాస్ వద్ద ద్విచక్ర వాహనాలు,కార్లు,బస్సులను వాహనాలను తనిఖీ చేశారు. వచ్చే నెల రెండవ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమరావతికి వస్తున్న నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లుగా తెలుస్తోంది.

## రక్త దానం-ప్రాణ దానంతో సమానం

**మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్**

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 26 సూర్య న్యూస్** స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న కదరమ్మ అనే గర్భిణీ మహిళకు రక్తం తక్కువ ఉండటంతో డెలివరీ కొరకు బిం పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు ని సంప్రదించగావారు వెంటనే స్పందించి స్టూడెంట్ బ్లడ్ గ్రూప్ సభ్యుడు అయినటువంటి ఆనంద్ చేత స్థానిక ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ నందు బింపాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు. రక్త దాత అయినటువంటి ఆనంద్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# నూతన చట్టం ద్వారా పకడ్బందీగా రెవెన్యూ రికార్డులు

**భూ భారతి చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలు, క్షేత్రస్థాయిలో నిరుపేదలకు అండగా నూతన చట్టం**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్న పేదల ప్రభుత్వ**

**సన్న బియ్యం పథకం దేశానికె ఆదర్శం....ప్రతి భూ సమస్యల పరిష్కారానికి గొప్ప వేదిక నూతన భూభారతి చట్టం**

**ఉగ్రదాడిలో మరణించిన వారికి నివాళి అర్పించిన రెవెన్యూ సదస్సు- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**మహబూబాబాద్ ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం – 25, అవగాహన సదస్సు శనివారం బయ్యారం మండల కేంద్రం శ్రీ కోదండ రామచంద్ర స్వామి కళ్యాణ మండపంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్,ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి,చదివి రైతులకు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం–2025 పై అవహన కల్పించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత విప్లవాత్మకమైన పారదర్శకంగా వేగంగా ప్రతి భూ సమస్యలకు పరిష్కారం కోసం నూతన భూభారతి చట్టం ప్రవేశపెట్టిందని,రైతులకు నిరుపేదలకు ఎలాంటి భూ సమస్యల రాకుండా ఉన్న సమస్యలను పరిష్కరించడానికి ఉచిత న్యాయ సేవలు, సమస్య ఉన్నచోటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి భూ సమస్యను ఎమ్మార్వో స్థాయి నుండి రెవిన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ తదితర స్థాయిలలో వారికి కేటాయించిన సమయాలలో భూ సమస్యను పరిష్కరించడం కోసం ఈ చట్టం ప్రత్యేకత అన్నారు. గత చట్టంలో రెవెన్యూ అధికారులకు ఎలాంటి సహాయం చేసే అధికారాలు లేక అనేకమంది సివిల్ కోర్టును ఆశ్రయించలేకపోయారు. ఇప్పుడు ఆ సమస్య లేదు అన్నారు. దరఖాస్తులను పరిశీలించి ఇరు వర్గాల వారికి నేరుగా నోటీసులు జారీ చేసి బహిరంగ విచారణ చేసి సమస్యను పరిష్కరించడం జరుగుతుంది అన్నారు, అప్పీల్ చేసే ఆప్షన్ ఈ నూతన చట్టంలో ఉందని అన్నారు. తద్వారా



అన్యాయం జరిగిన రైతుకు న్యాయం జరిగేందుకు కృషి చేయొచ్చు అన్నారు. రానున్న రోజుల్లో గ్రామ పాలన అధికారి సర్వేయర్ల నియమించి క్షేత్రస్థాయిలో రెవెన్యూ రికార్డుల నిర్వహణ భద్రంగా ఉండటం జరుగుతుం దని పారదర్శకంగా వేగంగా సేవల అందుతాయన్నారు. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరి అభ్యున్నతి కోసం కృషి చేస్తూ దేశానికె ఆదర్శంగా నిలిచింది అన్నారు. గత ధరణి కాలంలో పేద రైతులు నిజమైన లబ్ధిదారులు అనేక ఇబ్బందులకు పడ్డారన్నారు. ప్రస్తుతం భూభారతి నూతన చట్టం ద్వారా రైతుకు నిజమైన లబ్ధిదారులకు వెంటనే క్షేత్రస్థాయిలో వారికి కేటాయించిన సమయాలలో సమస్య పరిష్కరించి భూమిని అప్పగించడం జరుగుతుందన్నారు. గతంలో సాదా బైనామా అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ రూల్స్ భూభారతి చట్టం ప్రకారం రికార్డుల నిర్వహణ చేయడం జరుగుతుంది అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సన్నబియ్యం పథకం ప్రవేశపెట్టి పేదవాడి కి కడుపునిండా అన్నం తినే విధంగా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం,గ్యాస్ పంపిణీ,స్వయం సహాయక ఆర్థిక అభివృద్ధి, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగులైన యువతి యువకులకు ఉపాధి కల్పన భరోసా కల్పించడం జరుగుతుంది అన్నారు. రైతు రుణమాఫీ,రైతు భరోసా బోనస్,రైతు సంక్షేమం కోసం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికా ప్రకారం ముందుకు సాగుతుందన్నారు, (6) గ్యారంటీలు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె .వీరబ్రహ్మాచారి మాట్లాడుతూ గత ధరణి పోర్టల్ సమయంలో రెవెన్యూ అధికారులకు చిన్న సమస్యల పరిష్కారం అధికారం కూడా లేకుండా ఉండేదని పేద రైతులు సివిల్ కోర్టుకు పోలేక ఉండిపోయారని,ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా వారసత్వ భూముల పంపిణీ,గెట్టు పంచాయి తీలు, తదితర భూ సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పరిష్కరించడం కోసం ఈ పోర్టల్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు,ఏజెన్సీ చట్టాలకు లోబడి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల,ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహామూర్తి, ఏడీఏ ఏ.శ్రీనివాస్ రావు, డిపిఓ హరిప్రసాద్, స్థానిక తహసిల్దార్ బి.విజయ,ఎంపిడిఓ విజయలక్ష్మి, ఏఓ రాంజీ, పిఏసీఎస్సీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,సూరం సుధాకర్ రెడ్డి,చంద్ర రెడ్డి,వెంకటపతి,వీరస్వామి,సంబంధిత అధికారులు,రైతులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లలో ఆదివాసీలకు అన్యాయం జరిగిందని

## ఎమ్‌పిడీఓకి వినతిపత్రం అందజేత

**తుడుందెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ**

**మహబూబాబాద్ ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో కచనపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్లల్లో స్థానికులకు కాకుండా ఎక్కడినుంచో వచ్చిన కొని చర్ల మందాకిని,తూరుపాటి ఈశ్వరి, వీళ్లు ఇద్దరు కచనపల్లి కి వలస వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించారని మండల ఎమ్ పి డీ ఓ విజయ లక్ష్మి కి తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు అలెం కృష్ణ వినతి పత్రం అందించారు.వలసవచ్చిన వాళ్లకు ఇండ్లు ఇవ్వడం మూలాన 5వ షెడ్యూల్ లో నివసిస్తున్న ఆదివాసులకు అన్యాయం జరుగుతుందనీ ఐదో షెడ్యూల్ భూభాగంలో నివసించే ఆదివాసులకే ఇండ్లు ఇవ్వాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ డిమాండ్ చేశారు.ఏలాంటి అవినీతి అక్రమాలకు తావు లేకుండా నీస్పాక్షపాతంగా ఇందిరమ్మ ఇండ్లను బయ్యారం మండలం మొత్తం ఇవ్వాలని బయ్యారం మండల కమిటీ తుడుం దెబ్బ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో ఏప అశోక్,హరీష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## పేదల ధర్నాకు స్పందించిన తహసీల్దార్


**గోరంట్ల ఏప్రిల్ 26 సూర్య న్యూస్** మండలంలోని పాలసముద్రం క్రాస్ నందు నివాసం ఉన్న పేదలు త్రాగునీటి కోసం నిన్నటి దినం మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఇచ్చిన హామీ మేరకు..మండల తహసిల్దార్ మారుతి శనివారం పాలసముద్రం క్రాస్ వద్ద గల పేదల నివాసం ఉన్న కాలనీలో పర్యటించి వృధాగా ఉన్న నీటి ట్యాంకును పరిశీలించి అందుకు అవసరం అయిన మరమ్మత్తులు , పైప్ లైన్ కనెక్షన్ కోసం ప్రతి పాదనలు సిద్ధం చేసి తప్పకుండా నీళ్ల సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పేదలు సంఘం నాయకులు తాసిల్దార్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. పర్యటనలో మండల తాసిల్దార్ వెంట తలారి బాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న , జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత , భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగభూషణ ఇండ్ల స్థలాల సాధన పోరాట కమిటీ నాయకులు అంజనాదేవి ,ఆంజనేయులు, వెంకటరాముడు,అచ్చమ్మ , నంజుండప్ప , నూరమ్మ ,లక్ష్మీదేవి ,ముత్యాలప్ప , గంగాధర్ ,హబీబ్ , వడ్డెర సుకన్య ,నాగమ్మ , శోభ, గంగమ్మ,రామాంజినమ్మ తదితరులు పాల్గొన్నారు.



### ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి రావాలని

## గ్రామస్తులు ఆహ్వానం

**పామిడి ఏప్రిల్ 26 సూర్య న్యూస్ :** మండల పరిధిలో అనంపల్లి గ్రామం నందు భక్తాదులు సహకారంతో ఈనెల 28 29 30 తారీఖున శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం ఉన్నది ప్రారంభోత్సవానికి కచ్చితంగా రావాలని అన్నంపల్లి గ్రామస్తులు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మను రు జయరాం మరియు మండల ఇంచార్జ్ గుమ్మునూరు ఈశ్వరుని ఆహ్వానించారు అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ మేము మా కుటుంబ సభ్యులను కచ్చితంగా ఎవరైన కచ్చితంగా హాజరవుతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుంకప్ప, రామాంజనేయులు,వడ్డే నారాయణి, సుంకన్న, పల్లె శ్రీనివాసులు, యాదవ్, కాయల మహేష్,విశ్వనాథ్, ఆవుల శివ, తదితరులు పాల్గొన్నారు.



### పర్యాటకులపై ఉగ్రదాడి...

## పిరికిపందల చర్య

**జిల్లా బీసీ సంఘం అధ్యక్షురాలు పద్మా యాదవ్**

**అన్నమయ్య బ్యూరో ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిని తిరిగిపంద చర్య అని అత్యంత హేయమైన క్రూరమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించా లని అన్నమయ్య జిల్లా బీసీ సంఘం అధ్యక్షురాలు పద్మ యాదవ్ అన్నారు శనివారం ఆమె తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ అమాయకులైన పర్యాటకులపై ఉగ్రదాడి చేయ డాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పలువురికి పిలుపునిచ్చారు. మానవత్వం ఉన్న వారెవరు ఇలాంటి చర్యలు చేపట్టరని తెలిపారు. ఇలాంటి ఉగ్రముఖాలను తప్పకుండా తుద ముట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా జమ్మూ కాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని వారి డిమాండ్ చేశారు. కిరాయి మూకల అంతక ముఖల తుపాకీ గుండ్లకు బలహీన వారికి ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా శతాబ్రాత్రులకు ఉన్నతస్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఆమెతోపాటు పలువురు బిసి మహిళలు తదితరులు ఉన్నారు.



## వైష్ణవి మాత ఆశిస్సులతో తొలి సంతానం



**చౌడేపల్లి ఏప్రిల్ 26 సూర్య న్యూస్ :** మండలం లోని పుదిపట్లలో వెలసిన స్వయంబు వైష్ణవిదేవి ఆశిస్స లతో సంతానం లేని దఘుపతులకు సంతాన భాగ్యం ఖలిగి సాక్షాత్తు అమ్మవారే తమకు పుట్టినదని సదరు దంపతులు అమ్మవారి కి అభిషేకం నిర్వహించడం జరిగిందని ఆలయ ప్రధాన అర్చకురాలు శ్రావణి తెలియజేశారు. అమ్మవారి ఆశిస్సుల వలన ఆడపిల్ల పుట్టినదని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ దర్మకర్త వినోద్ కుమార్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

# చోరీ కేసులో 6 మంది అరెస్ట్

### 20 తులాల బంగారం,248 గ్రాముల వెండి, స్వాధీనం

**పులివెందుల ఏప్రిల్ 26సూర్య న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా చోరీలు చేస్తున్న 6 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 20 తులాల బంగారం 248 గ్రాముల వెండిని స్వాధీనం చేసుకున్నామని పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ తెలిపారు. శనివారం స్థానిక పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ఉలిమెల్ల రింగ్ రోడ్డు వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా దొంగతనాల కేసులో ముద్దాయిలుగా ఉన్న ఆరుగురు రెండు ద్విచక్ర వాహనాలపై వెళుతుండగా అర్బన్ సీఐ చాంద్ భాషా సిబ్బందితో కలిసి వారిని అరెస్టు చేశారన్నారు. జిల్లాలో 12 కేసులలో ముద్దాయిలుగా ఉన్న వల్లెపు నవీన్, కత్తులూరు గణేష్, మంజుల గంగాధర్, కొమ్మెర రాజశేఖర్, వల్లెపు గంగాధర్, వల్లెపు వెంకటచంద్ర మహేష్, అరెస్ట్ చేశారు. వీరు పులివెందుల, ఎర్రగుంట్ల, కలమల్ల, బద్వేలు ప్రాంతాలలో తాళాలు వేసిన ఇళ్లను అనువుగా చూసుకొని దొంగతనాలకు పాల్పడం జరిగిందని తెలిపారు. బంగారు, వెండి ఆభరణము లతో పాటు రెండు మోటార్ సైకిల్, ఒక టీవీని రికవరీ చేయడం జరిగినదని తెలిపారు. దొంగలను పట్టుకున్న హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి, నూర్ భాషా, రామ్ రమేష్, ఎల్లారెడ్డి, సుబ్రహ్మణ్యం ,సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించడం జరిగిందన్నారు. వీరికి త్వరలో రివార్డ్ మనీని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, చేతుల మీదుగా అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ వెంకటరమణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



### మఠం శివాలయంలో గర్భాలయ...

## త్రిపీఠ స్థాపన మహోత్సవం



**జగ్గయ్యపేట ఏప్రిల్26 సూర్య న్యూస్ :** జగద్గురువులు శ్రీశ్రీశ్రీ కాంచీ కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ మహాస్వామి వారి దివ్యానుగ్రహంతో కాంచి పీఠ ఆస్థాన సిద్ధాంతి లక్కావజ్ఝల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి పర్యవేక్షణలో పాలేటి నది ఒడ్డున శ్రీ శివపంచాయతన కృష్ణశిలా దేవాలయ నిర్మాణములో భాగంగా గర్భాలయ త్రిపీఠ స్థాపన మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య),ఎమ్మెల్యే సతీమణి శ్రీరాం శ్రీదేవి అమ్మాజీ, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మరియు వార్డ్ కౌన్సిలర్స్ ,పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో

## చలివేంద్రం ఏర్పాటు




**హిందూపురం ఏప్రిల్ 26సూర్య న్యూస్:** నియోజకవర్గం పరిధిలోని లేపాక్షిమండల కేంద్రం లొ వేసవి కాలం దృష్టిలొ ఉంచుకొని లేపాక్షి తహసీల్దార్ సౌజన్య లక్ష్మి శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. తహసీల్దార్ కార్యాలయానికి పనులపై వచ్చే ప్రజల దాహర్తి తీర్చాలానే సదుద్దేశం తొ కార్యాలయం అవర్ణం లొ చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది అని తహసీల్దార్ తెలిపారు.అదేవిదంగా వేసవి లొ పక్షులకు నీటి కొరత సహజం,వాటికీ కూడా నీటి తొట్టిల ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లొ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రమీలమ్మ,కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

### తిరుపతి రుయా ఆసుపత్రికి ఆర్థో విభాగానికి రోగులకు ఉపయోగపడే

## పరికరాల వితరణ : పుట్టారెడ్డి ధ్రువ

**చిన్న గొట్టిగల్ ఏప్రిల్ 26 సూర్య న్యూస్ :** మండలం స్థానిక పంచాయతీ చెరువు ముందర పల్లికు చెందిన పుట్టారెడ్డి దమరక నాధ రెడ్డి ఇటీవల రోడ్ ప్రమాదానికి గురై తిరుపతి రుయా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. అక్కడ వైద్య నిపుణులు పరీక్షించి ఎముకలు విరిగాయని నిర్ధారించిచారు. మరుసటి రోజు వైద్యుల బృందం శస్త్రచికిత్స చేశారు. అంతేకాకుండా దమరకనాధ రెడ్డి, తన మనమడు పుట్టరెడ్డి 'ధృవ్' (Dhruv) పేరున ఆర్థో విభాగానికి, రోగులకు ఉపయోగపడే పరికరాలు కొనుగోలు చేసి కానుకగా ఇచ్చారు. అంతేకాకుండా రుయా ఆసుపత్రి అధికారులు అభినందించారు. దమరుక నాది రెడ్డికి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలాఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా. మధుసూదన్, డా. వెంకట్, డా. రవిశంకర్, డా. వంశీ యాదవ్, డా. వినయ్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



తిరుపతి రుయా హాస్పిటల్ కి పరికరాలు వితరణ ఇస్తున్న దమరుకనాథ రెడ్డి కుటుంబీకులు

## అన్నప్రసాద వితరణ పథకానికి విరాళము



**శ్రీశైలం ఏప్రిల్ 26సూర్య న్యూస్** శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం నిత్యం నిర్వహించే అన్నప్రసాద వితరణ పథకానికి శనివారం నాడు డి.కిరణ్ కుమార్ హైదరాబాద్ వాస్తవ్యులు 1,00,000 విరాళాన్ని విరాల పరిరక్షకులు జి.రవికి అందజేశారు.విరాల భక్తులకు తగు రశీదుని శ్రీ స్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాదాలను,శేషవస్త్రాలను దేవస్థానం వారు దాతలకు అందించడం జరిగింది.

### వైసిపి రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శిగా...

## కోనంకి జనార్ధన్ నాయుడు



**ఆలూరు (రూరల్) ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** వైసీపీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శిగా కోనంకి జనార్దన్ నాయుడు నియామకం అయ్యారు.ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి శుక్రవారం నియామక ఉత్తర్వులు విడుదల చేశారు.కామినేహాళ్ జనార్దన్ నాయుడు వైసీపీ కి అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పదవికి ఎన్నిక చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు,ప్రస్తుత కూటమి ప్రభుత్వం అమలు చేస్తామని చేసిన హామీలను అమలు చేయకపోవడం వంటి వాటిపై విస్తృతంగా ప్రచారం చేస్తానన్నారు.తనకు అవకాశం కల్పించిన వైసీపీ అధినేత వైయస్ .జగన్మోహన్ రెడ్డి కు,వైసీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ వి .మోహన్ రెడ్డి కు ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి కు కృతజ్ఞతలు తెలిపారు.

### పట్టా భూములలో ఇసుక త్రవ్వకాలు జరిపేలా

## ఉత్తర్వులు జారీ చెయ్యాలి : జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** పట్టా భూములలో ఇసుక త్రవ్వకాలు విషయంలో ఆయా పట్టాదారుల ద్వారా మాత్రమే త్రవ్వకాలు జరిపేలా ఉత్తర్వులు జారీ చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రానున్న వర్షాకాలం దృష్ట్యా ప్రతి నియోజక వర్గం పరిధిలో ఇసుక స్టాక్ పాయింట్లు ఏర్పాటు చేసి, వాటి ద్వారా కార్యకలాపాలు పూర్తి స్థాయిలో నిర్వహించేలా ఆర్డీవోలు పర్యవేక్షణా చేయాలన్నారు. నిర్దేశించిన మేరకు ఆయా నియోజక వర్గాల్లో ఇసుక స్టాక్ పాయింట్లు లో ఇసుక అందుబాటులో ఉంచాలని, ఇందుకు సంబంధించి ఏజెన్సీస్ ను బాధ్యులను చేయాలన్నారు. ఎవరైనా ఆమేరకు పనులు చేపట్టడం లో ముందుకు రాకపోతే వారికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. జిల్లా పరిధిలో సెమీ మెకానైజ్డ్ పాయింట్స్ కోసం పురుషోత్తమపల్లి ప్రక్కిలంక, అరికరేవుల, చిడీపి గుర్తించిన నలుగురు కాంట్రాక్టర్లు వారికి నిర్దేశించిన 24,06,000 మెట్రిక్ టన్నుల ఇసుక త్రవ్వకాలు చేపట్టాల్సి ఉందన్నారు. ఇతర జిల్లాలకు కేటాయించిన 29,49,450 మెట్రిక్ టన్నుల ఇసుక పెండ్యాల , కుమారదేవరం , తాడిపూడి , సింగవరం , కాటవరం పాయింట్స్ కు చెందిన కార్యకలాపాల వివరాలను కలెక్టర్ కోరడం జరిగింది. ఇందుకు సంబంధించి ఆయా జిల్లాల్లో ఏజెన్సీస్ ను నియమించుకోవడం జరుగుతున్నట్లు మైన్స్ అధికారి తెలియ చేశారు. 70.42 ఎకరాల పట్టా భూములలో ఇసుక త్రవ్వకాలు కోసం 12 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అదనపు ఎస్పీ ఎన్ బి ఎమ్ మురళీ కృష్ణ, జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్ రాణి సుస్మిత , ఇరిగేషన్ డి ఈ ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.



### సమాజంలో అవివేకపు ఆలోచనలు మరియు దోపిడీకి గురైన మైనర్లు

## ఓ.సి.ఎస్.ఇపై అవగాహన కార్యక్రమం

**గుంతకల్లు ఏప్రిల్ 26 సూర్య న్యూస్ :** ఆన్లైన్ సేఫ్టీ మరియు ఇంటర్నెట్ వినియోగం పట్ల, పిల్లలు ఏ కంటెంట్‌ను యాక్సెస్ చేస్తున్నారో, వారు ఏ సైట్లలో ఉన్నారో ప్రతి ఒక తల్లి మరియు తండ్రి పిల్లల సంరక్షణకు ఏమి ఏ విధమైన ముందు చూపు కలిగి ఉండాలి అనే విషయాలను రెండవ పట్టణ సీఐ ఎపి.మస్తాన్ వివరించారు.ఇంకా బాల్య వివాహం చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలు పిల్లలు డ్రగ్స్ కు అలవాటు పడటం వల్ల వచ్చే అనర్థాలు గురించి వివరించారు. ఫోక్సో చట్టం గురించి అబ్బాయిలు,అమ్మాయిలు ఏ విధమైనటువంటి జాగ్రత్తల్లో ఉండాలి అనే విషయాలను చట్టం ఏ విధంగా పిల్లలకు సహాయం చేస్తుంది అనే విషయాలను గురించి మస్తాన్ వివరించారు. పిల్లల కదలికను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారికి జాగ్రత్తలు తెలపాలనీ,ఇంకా ప్రతి ఒక్క కుటుంబం లో సభ్యులందరూ కూడా డబ్బు విషయంలో కానీ పర్సనల్ సమాచారాన్ని ఆన్లైన్లో ద్వారా వేరే వ్యక్తులకు గాని వేరే యాప్ లింక్ లు డౌన్లోడ్ చేసుకోకూడదు అనే విషయాలను సి.ఐ వివరించారు.జిల్లా బాలల పరిరక్షణ సమితి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వరి మాట్లాడుతూ ఏప్రిల్ 30 వ తేదీ అక్షయ తృతీయ రోజున మంచిరోజు అనే ఉద్దేశ్యంతో, అనంతపురం జిల్లాలో చాలా బాల్య వివాహాలు జరిగే ఆస్కారం ఉందని అందుకోసం బాల్య వివాహాల గురించి,వాటి అనర్థాలు చట్టం గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి ఈ బాల్య వివాహాల నిరోధనికి అన్ని శాఖలు కలిసి పనిచేయాలని ప్రతి గ్రామ సంఘం మీటింగ్ నందు అజెండా పాయింట్లో బాలల హక్కులు మరియు బాల్య వివాహాలపై ఒక జెండా పాయింట్ చేసుకుని మాట్లాడాలని తెలపడం జరిగింది.నాగలక్ష్మి హ్యాండ్స్ ఆధ్వర్యంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ కార్యక్రమంలో భాగంగా కోఆర్డినేటర్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాల బాలికలకు ప్రతి ఇంట్లో ప్రతి పిల్లవాడికి మరియు అమ్మాయిలకు కచ్చితంగా నేర్పించాలని, ఆన్లైన్ లో మాయ మాటలు చెప్పి అమ్మాయి పైన గానీ, అబ్బాయి పైన గాని ఎటువంటి అఘాయిత్యాలు జరిగిన లేదా శారీరక హింసకు మానసిక హింసకు గురైన ఫోక్సో చట్టం ప్రకారం శిక్ష పడుతుందని తెలిపారు. అలాగే తల్లితండ్రులు ఇంటిలో పిల్లలను మొబైల్ ఫోన్ ఇచ్చినప్పుడు ఏమి చూస్తున్నారో ఏమి మాట్లాడుతున్నారో అనే విషయాలపై తల్లిదండ్రులు గమనించవలసిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులపై ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులు మొబైల్ ఫోన్ లు పిల్లలకు దూరంగా ఉంచి వారితో టైం కేటాయించాలనీ వివరించారు. ఈకార్యక్రమం లో జిల్లా బాలల పరిరక్షణ సమితి చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరి,హ్యాండ్స్ కోఆర్డినేటర్ నాగలక్ష్మి, టూ టౌన్ పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ మన్నెమ్మ, మరియు పొదుపు సంఘాల లీడర్లు ,ఆర్పీలు పాల్గొనడం జరిగింది.



సూర్య

ఆదివారం 27 ఏప్రిల్, 2025

## మీ కుటుంబాన్ని ఆదుకొనే ఆపద్బాంధవుడుగా
# పవన్ కళ్యాణ్ ఉన్నారు

**జెఎస్పి ఇన్చార్జ్ దేవర మనోహర్**

**డిప్యూటీ సీఎం...మృతుడు సిద్దయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించినట్లు వెల్లడి**

**పవన్ కళ్యాణ్ అంటేనే ఒక భరోసా..ఒక భద్రత... జెఎస్పీ మండల కన్వీనర్ దూది జస్వంత్**

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** మీ కుటుంబానికి అండగా నిలిచే ఆపద్బాంధవుడు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం గా ఉన్నారని ఆయనే ఆదుకుంటాడని





జనసేన పార్టీ చంద్రగిరి నియోజక వర్గం ఇంచార్జ్ దేవర మనోహర్ అన్నారు. ఏనుగు బారిన పడి మృతి చెందిన దాసరి గూడెం సిద్దయ్య, అతని కుటుంబానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 10 లక్షలు ఎక్స్గ్రేషియాను ప్రకటించడం హర్షనీయమని పలువురు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. శుక్రవారం రాత్రి చిట్టేచర్ల పంచాయతీ భోగేవాండ్లపల్లి సమీప ప్రాంతంలో ఉన్న వరి పంట పొలాలను ఏనుగు ధ్వంసం చేసింది. ఆ సమయంలో కొంతమంది యువకులతో కలసి ఏనుగును అడవుల్లోకి మళ్లించే దిశగా అరుపులుతో కూడిన కేకలు వేయడంతో పారిపోవడానికి ప్రయత్నించిన ఏనుగు బహు కోపోద్రేకానికి గురై యువతపై తిరగబడడంతో యువకులు పరుగులు తీశారు. ఆ సమయంలో వారితో కూడా ఉన్న మృతుడు సిద్దయ్య ఏనుగు భారి నుంచి తనను తాను కాపాడుకో లేకపోయాడు. అడ్డగించిన ఏనుగు ఘుంకరించి తన తొండంతో సిద్దయ్యను పైకెత్తి విసిరి నేలకు బాధడంతో సిద్దయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన రాష్ట్రవ్యాప్తంగా దుమారని లేపింది. స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం మృతిచెందన సిద్దయ్య కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియాను ప్రకటిస్తూ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు. ఈ సందర్బంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు దూది జస్వంత్ మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అంటేనే ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ఒక భద్రత ఒక భరోసా అన్నారు. కార్యకర్తలకు కొండంత అండగా నిలిచే పవన్ కళ్యాణ్ జనం కోసం పనిచేస్తున్న సేనాదిపతి అని ఆయన పై ప్రశంస జల్లులు కురుపించారు.

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై వెల్లువెత్తిన అభినందనలు..** కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న చిట్టేచర్ల పంచాయతీ దాసరిగూడెంకు చెందిన సిద్దయ్య, ఏనుగు దాడిలో మృతి చెందడంతో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో నష్టపోకుండా ఉండే విధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీసుకున్న నిర్ణయం హర్షనీయమని యడంవారిపల్లి కి చెందిన అమెరికా ఎన్ ఆర్ ఐ వాసు,మండల అధ్యక్షుడు దూది జస్వంత్ పార్టీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినోద్,నాయకులు రూపేష్,లోశెట్టి రాజశేఖర్, జయశంకర్,గురు, సతీష్,సాయి,కేశవమూర్తి, మురళి ఉగ్రహారం మని తో పాటు పలువురు ప్రముఖులు తమ అభినందనలతో హర్షం వ్యక్తంచేశారు.

## అక్రమ నిల్వ మద్యంపై...
# జులు విదిల్చిన పోలీసులు

**కొత్తపేట ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** మండలం లో వానపల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన రూ. 20 వేల విలువైన మద్యం బాటిళ్ళను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.




కొత్తపేట పోలీసు స్టేషన్ వద్ద శనివారం ఈ వివరాలను రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్ వెల్లడించారు. కొత్తపేట మండలం రామ్మోహనరావు పేటలో కుంచే రమేష్ అనే వ్యక్తి ఇంట్లోనే మద్యం బాటిళ్లు నిల్వ చేసి విక్రయాలు చేస్తున్నారన్న సమాచారంతో ఎస్సై జి. సురేంద్ర సిబ్బందితో కలిసి దాడి చేసారు.ఆ సమయంలో నిందితుడు రమేష్ గోడ దూకి పారిపోగా,అతని ఇంట్లో ఉన్న 110 మద్యం బాటిళ్లు,రూ.6272 నగదుతో పాటు అతని మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నామని,ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ తెలిపారు.

# ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

**చెన్నుని పేటలోని ఇళ్లపై ప్రమాదకరంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు**

**రుద్రవరం ఏప్రిల్ 26 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని చెన్నుని పేటలో ఉన్న ఇళ్లపై విద్యుత్ తీగలు క్రిందకు వేలాడుతూ ప్రమాదకరంగా మారుతున్నాయని కాలనీవాసులు



తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా మా ఇళ్లపై ఉన్న విద్యుత్తు తీగలు రోజురోజుకు కిందికి వాలుతున్నాయన్నారు. కాలనీలోని హుస్సేన్ భాష ఇంటిపై ఉన్న విద్యుత్ తీగలు ఇంటి స్లాబ్ కు తగులుతూ ఉండడంతో ఏ క్షణంలో ప్రమాదం సంభవిస్తుందోనని ఆందోళనతో సంబంధిత అధికారులకు విద్యుత్ తీగలను పైకి ఎత్తమని చెప్పిన స్పందించడం లేదని తెలిపారు. ఏ క్షణంలో ప్రమాదం ముంచుకొస్తుందో తెలియక భయాందోళనతో బ్రతుకుతున్నామని తెలిపారు . ఉన్నతాధికారులు స్పందించి ఇళ్లపై కిందికి ఉన్న విద్యుత్ తీగలను పైకి ఎత్తేలాగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఢీకొన్న కారు... తప్పిన ప్రమాదం

**విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఢీకొన్న కారు**

**రుద్రవరం ఏప్రిల్ 26 సూర్య న్యూస్** మండలంలోని చిన్నకంబలూరు గ్రామంలోని మలుపు దగ్గర విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు



దెబ్బతినగా రెండు విద్యుత్ స్తంభాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వివరాల్లోకెళితే డి కొట్టాల గ్రామానికి చెందిన వారు శనివారం కారులో ఆళ్లగడ్డ వైపు నుంచి ఢీకొట్టాల గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో చిన్న కంబలూరు గ్రామంలో ఉన్న మలుపు దగ్గర ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించబోయి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదు మంది క్షేమంగా బయటపడ్డారు. కారు స్వల్పంగా దెబ్బ తిన గా, రెండు విద్యుత్ స్తంభాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రమాదం జరిగిన వెంటనే గ్రామస్తుల అక్కడికి చేరుకొని కారులో ఉన్న వారందరినీ క్షేమంగా బయటకు తీశారు. ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా బయటపడడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# గన్నవరాన్ని సుందరవనంగా తీర్చిదిద్దెందుకు కృషి ఎమ్మెల్యే యార్లగడ్డ

**పల్లెనిద్ర కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే**

**విజయవాడ ఏప్రిల్ 26 సూర్య న్యూస్** గన్నవరాన్ని అందమైన సుందరవనం గా తీర్చిదిద్దెందుకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ తెలిపారు. శుక్రవారం రాత్రి గన్నవరంలో గ్రామ సభ నిర్వహించిన అనంతరం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. పాత గన్నవరంలోని శ్రీ తిరుపతమ్మ ఆలయ కళ్యాణ మండపంలో శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు వివిధ శాఖల అధికారులు, గన్నవరం ప్రజలు వివిధ పార్టీల నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సామాజిక, వ్యక్తిగత సమస్యలను పెద్ద ఎత్తున ఆయన దృష్టికి స్థానికులు తీసుకురాగా సానుకూలంగా స్పందించిన యార్లగడ్డ నిర్దిష్ట గడువులోగా ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలిక సమస్యలకు నాయకులతో చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించారు. అనంతరం పార్టీ పటిష్టతపై నాయకులతో సమాలోచనలు జరిపారు. అర్ధరాత్రి రెండు గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కు వచ్చారు. అనంతరం నిద్రకు ఉపక్రమించిన వెంకట్రావు ఉదయం ఆరు గంటలకే నిద్ర లేచి తిరుపతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు జాస్తి శ్రీధర్ అమ్మవారి శేష వస్త్రాన్ని, చిత్రపటాన్ని యార్లగడ్డకు బహుకరించారు. అల్పాహారం ముగించుకొన్న అనంతరం పెద్దసంఖ్యలో వచ్చిన స్థానికులు పలు సమస్యలను ఆయన వద్ద లేవనెత్తగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అయన అక్కడి నుండి పాటిదిబ్బల వద్దకు చేరుకొని జాతీయ రహదారి పై ఉన్న డ్రైనేజీలో పూడికతీత పనులను జెసిబి తో ప్రారంభించారు. గ్రామంలోని బీసీ కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరిందని మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ తులిమిలి ఝాన్సీ ఎమ్మెల్యేని కోరగా కమ్యూనిటీ హాలును పరిశీలించిన



యార్లగడ్డ కమ్యూనిటీ హాల్ కొత్తగా నిర్మించడానికి ఇక్కడకు సమీపంలోని కేసరిపల్లి గ్రామ పరిధిలో గల రియల్ వెంచర్లలో కామన్ సైట్ ని కేటాయించాలని, కమిటీ హాల్ నిర్మాణానికి గన్నవరం పంచాయతీ నుంచి రూ.15 లక్షలు, మండల పరిషత్ నుంచి రూ. 20 లక్షలు, కేసరపల్లి పంచాయతీ నుంచి రూ. 10 లక్షలు చొప్పున నిధులు కేటాయించాలని, ఇంకా అవసరమైన నిధులు తాను మంజూరు చేయిస్తానని తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శిధిలావస్థకు చేరిన బీసీ కమ్యూనిటీ హాలు తొలగించి ఈ ప్రదేశంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేద్దామని ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం గన్నవరం సామాజిక వైద్యశాలకు చేరుకున్న ఆయన వైద్యశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులను పరిశీలించారు. హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ సి ఎస్ ఆర్ నిధుల నుంచి అందించిన ఏసీలు, ఫ్రిడ్జ్ లు, రోగుల బెడ్లు, కంప్యూటర్ మానిటర్లను వెంకట్రావు చేతుల మీదుగా వైద్యశాల సూపరింటిండెంట్ కి అందజేశారు. అనంతరం గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఆగిరిపల్లి రోడ్ లో మాంసం కోట్ల వరకు పాదయాత్ర చేసిన ఆయన రెండు రోజుల క్రితం చేపట్టిన రహదారి ఆక్రమణ తొలగింపు పనులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ఆక్రమణ తొలగించడంతో రోడ్డు విశాలవంతంగా మారిందన్నారు. ఈ రహదారిలో వంకరటింకరగా ఉన్న డివైడర్ ను తొలగించి రహదారిని పునర్ నిర్మించిన అనంతరం డివైడర్ను ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ రహదారిలో వివిధ ప్రాంతాల్లో ఉన్న మహనీయుల విగ్రహాలన్నిటినీ డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసి ఎవరికి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. విమానాశ్రయం పక్కనే ఉన్న గన్నవరం గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సలహాలు సూచనలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. గన్నవరం సామాజిక వైద్యశాలలో రోగులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వైద్య పరీక్షలు అవసరమైన అన్ని పరికరాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ నుంచి తన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వైద్యశాలలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవడం తోపాటు స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు వీలు కలిగిందని ఈ సందర్భంగా యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య,వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ పడమట రంగారావు, ఉప సర్పంచ్ పొలడుగు నాని, టిడిపి నాయకులు జాస్తి ఫణిశేఖర్, బడుగు ఝాన్సీ, నూతక్కి సునీల్, విజయ్,పరుచూరి నరేష్, రామినీడు బసవపూర్ణయ్య, దేవినేని సులోచన, కాట్రగడ్డ అరుణకుమారి, స్థానికులు మండవ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న ట్రాక్టర్



**కొత్తపేట ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలంలో ఉపాధి హామీ పనుల నిమిత్తం కొత్తపేట మండలం అవిడి గ్రామం చప్పిడి వారి పాలెం నుండి ఉదయం 6 గంటలకు 8 మంది మహిళలతో బయలుదేరిన ఆటోను ట్రాక్టర్ ఢీకొనడంతో 6 మంది మహిళల కు గాయాలయ్యాయి.ప్రమాదం గమనించిన స్థానికులు క్షతగాత్రులను అంబులెన్స్ లో కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ధర్మవరంలో పలు లాడ్జిలు మరియు వాహనాలు
# తనిఖీ చేసిన టూ టౌన్ సిఐ రెడ్డప్ప

**ధర్మవరం ఏప్రిల్ 26 సూర్య న్యూస్** ఇటీవల జమ్ము కాశ్మీర్ లోని పహల్గాన్ లో ఉగ్రదాడి నేపథ్యంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ పి వి రత్న ఆదేశాల మేరకు ధర్మవరం డిఎస్పి



హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణంలో ఉన్న లాడ్జిలు మరియు వాహనాలు ధర్మవరం టూ టౌన్ సీఐ రెడ్డప్ప తమ సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలకు వచ్చే వారి వివరాలు సక్రమంగా వారి వద్ద రిజిస్ట్రేషన్ లో నమోదు చేయడం లేదని టూ టౌన్ సిఐ రెడ్డప్ప తమ తనిఖీలలో వెల్లడైందని తెలిపారు.లాడ్జీలకు వచ్చేవారి నుండి గుర్తింపు అయిన ఆధార్ కార్డ్ వారి మొబైల్ నెంబర్ పూర్తి వివరాలు తీసుకున్న తర్వాత లాడ్జిలోకి అనుమతించాలని లాడ్జిలలో ఉన్న వారి వివరాలు తప్పనిసరిగా రిజిస్టర్ లో సేకరించాలని అదేవిధంగా ఎవరైనా అనుమానితులుగా కనిపిస్తే ధర్మవరం పోలీస్ శాఖ వారికి తెలియజేయాలని లాడ్జిల యాజమాన్యానికి తెలియజేశారు. శనివారం సాయంత్రం ధర్మవరం నుంచి బత్తలపల్లి కి వెళ్లే మార్గంలో పలు అనుమానిత వాహనాలు నిలిపి తనిఖీలు చేశారు. వాహనదారులు మీకు ఎవరైనా మార్గ మధ్యలో మీ వాహనాలు నిలిపి మిమ్మల్ని లిఫ్ట్ అడిగితే మీకు పరిచయం లేని వారికి మీ వాహనంలో లిఫ్ట్ ఇవ్వకూడదు అని అన్నారు.

## ఒక కుటుంబం.. ఒక పారిశ్రామిక వేత్త
# లక్ష్యాలను సాధించాలి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు ఏప్రిల్ 26సూర్య న్యూస్** ఒక కుటుంబం.. ఒక పారిశ్రామిక వేత్త లో భాగంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను





ఆదేశించారు.శనివారం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఒక కుటుంబం.. ఒక పారిశ్రామిక వేత్త లో భాగంగా ఎంట్రప్రెన్యూర్షిప్ యాక్షన్ ప్లాన్ (EAP)2025-2026 అమలుకు సంబంధించి మెప్మా, మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన్ ఫ్యామిలీ ..వన్ ఎంట్రప్రెన్యూర్ లో భాగంగా జిల్లాకు 2827 ఎంఎస్ఎంఈ ల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, మెప్మా, మున్సిపల్ అధికారులు ఈ లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, ఫుడ్ సర్వీసెస్, రిటైల్ షాపులు,ఇతర సేవా రంగాలతో పాటు ఇంకా మెరుగుపరచడానికి స్పెషల్ ప్రాజెక్ట్ ర్యాపిడో సర్వీసెస్, తృప్తి క్యాంటీన్లు, టూరిజం సర్వీసెస్ లాంటి రంగాల్లో యూనిట్లను స్థాపించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఈ అంశంపై త్రైమాసిక లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, వీటిని సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ నాగ శివ లీల, ఎల్ డి ఎం, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జి ఎం డి ఐ సి అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# గజ్జహల్లి గ్రామంలో జరిగిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోండి

**సర్వసభ్య సమావేశంలో మండల వ్యవసాయ అధికారి కి ఎంపిటిసి కెంచప్ప అభ్యర్థన...మండల సర్వసభ్య సమావేశానికి విద్యా,విద్యుత్ శాఖ అధికారులు డుమ్మా**

**హొళగుంద ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో ఈ మధ్యకాలంలో కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి రైతులను ఆదుకోవాలని గజ్జహల్లి







ఎంపిటిసి కెంచప్ప వ్యవసాయాధికారి ఆనంద్ లోకదళ్కు అభ్యర్థించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మూడు నెలలకు ఒకసారి వైస్ ఎంపీపీ సింధువాళం గాదెమ్మ అధ్యక్షతన,జడ్పిటిసి కురువ బుజ్జమ్మ, ఎంపీడీవో విజయ లలిత నేతృత్వంలో ఏర్పాటుచేసిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొని మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఇందులో భాగంగా ఉపాధి హామీ ఎపిఓ మల్లికార్జునయ్య వేసవిలో ఉపాధి హామీ కార్మికులకు పనులు కల్పించడమే కాక, సకాలంలో కూలీ డబ్బులు చెల్లించేలా చర్యలు చేపడతామన్నారు. వైద్య శాఖ తరపున గజ్జహల్లి పీహెచ్సీలో పనిచేస్తున్న వైద్య బృందము మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాలంలో వేసవి తీవ్రతను తట్టుకునేలా ప్రజలు తగు జాగ్రత్తలను తీసుకోవాలని కూల్డ్రింకులను తాగకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లను మరియు టెంకాయ పాలు, మజ్జిగ తాగుతూ వడదెబ్బకు లోను కాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆర్ అండ్ వి ధి అధికారులు ధనాపురం హొళగుంద రోడ్డును మరమ్మతులు చేపట్టాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరారు. అలాగే గజ్జహల్లి గ్రామంలో అకాల వర్షాలకు వరి రైతులు తీవ్రంగా నష్టపోయారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ఎంపీటీసీ కెంచప్ప అధికారులను కోరగా ఏవో ఆనంద్ లోకదళ్ కచ్చితంగా ఓరి రైతులను ఆదుకునేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అయితే రైతులు ఈ కేవైసీని చేసుకున్న వారు మాత్రమే అర్హులవుతారని ఆయన చెప్పుకొచ్చారు. అదేవిధంగా ఇతర శాఖల నుండి పలువురు అధికారులు మాట్లాడారు. ఇదిలా ఉండగా మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి విద్య,విద్యుత్ అధికారులు రాకపోవటం గమనార్హం. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ హరీంద్ర, పంచాయతీ సెక్రటరీలో రాజశేఖర్ గౌడ్, నాగరాజు, ఎంపీటీసీలు, లింగంపల్లి, నెరనికి, ఇతర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి..

### పట్టణ మసీదు ముత్వలీలు డిమాండ్

**ధర్మవరం ఏప్రిల్ 26 సూర్య న్యూస్** ఇటీవల కాశ్మీర్లో జరిగిన ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన వారికి పట్టణంలోని మసీదు ముత్వళీలు సంతాపం తెలుపుతూఈ దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని వారు తెలిపారు. అనంతరం జామియా మసీదు, మదీనా, ఇతర మసీదుల కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ సంఘటన చాలా బాధాకరమని, టూరిస్టుకు వెళ్లిన అమాయకులను గొంతు కోసి చంపడం హేయమైన చర్య అని వారు తెలిపారు. ఇటువంటి ఉగ్రవాదుల పై కఠిన చర్యలతో పాటు కఠినంగా శిక్షించాలని వారు తెలిపారు. మున్ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు కమిటీ ముత్తు వల్లి అబ్దుల్ ఖాదర్ సాబ్, కార్యదర్శి హైదర్ వలీ, మౌలానా అబుతాహీర్, మదీనా మసీదు ముత్వల్లి నాగూర్ హుస్సేన్, ఫారూఖ్ ఖాన్, నూర్ మహమ్మద్, ఇమ్రాన్, మదర్ వలి, టిప్పు సుల్తాన్, షబ్బీర్ ,టీం యువకులు, ముస్లిం మైనారిటీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**గుంతకల్లు ఏప్రిల్ 26 సూర్య న్యూస్ :** అనంతపురం టౌన్, కమలానగర్, శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ దగ్గర నివాసం ఉంటున్న దేవిరెడ్డి ఆనంద్, వయస్సు 54 సం తండ్రి వెంకటరమణప్ప అను వ్యక్తి లామినేషన్ సెంటర్ పెట్టుకుని జీవనం సాగిస్తుండేవాడు.ఆనంద్ కి రాయదుర్గం పట్టణానికి చెందిన సుజాత తో వివాహం జరిగినది. వీరికి ఒక కుమారుడు ఆనంద్ గత కొన్ని సంవత్సరాల నుండి మద్యం త్రాగుటకు బానిసై ఎక్కువగా మద్యం సేవించి తరచూ భార్య, కొడుకుతో వాగ్వాదం పెట్టుకునేవాడు.ప్రతి రోజు మద్యం సేవించడం తో భరించలేక భార్య సుజాత తన పుట్టినింటికి వెళ్ళిపోయింది. సుమారు రెండు నెలల క్రితం ఆనంద్ ఇంటి నుండి బయటికి వచ్చి గుంతకల్లు, కర్నూలు తదితర ప్రాంతాలలో తిరుగుతూ ఉండేవాడు.అప్పటి నుంచి ఆనంద్ ఇంటికి వెళ్లకుండా అక్కడక్కడ రైల్వే స్టేషన్లో ఉండేవాడు. 26.04.2025 వతేదీన గుంతకల్లు టౌన్, రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్నటువంటి పాడుబడిన రైల్వే క్వార్టర్స్ లో సదరు పాడుబడిన ఇంటి పైకప్పుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని వేలాడుతూ ఉండగా అటువైపుగా తిరుగుతున్నటువంటి భిక్షాటన చేసుకునే వాళ్ళు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చిరు. గుంతకల్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు నేర స్థలానికి వెళ్లి పరిశీలించగా ఉరి వేసుకుని వేలాడుతున్నటువంటి ఆనంద్ జేబులో ఉన్నటువంటి ఫోన్ నంబర్లు ఆధారంగా వారి భార్య బంధువులకు తెలియచేశారు.వారు గుంతకల్లుకు వచ్చి ఫిర్యాదు చేయగా ఆనంద్ శవాన్ని గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



## ఏనుగు దాడిలో సిద్దయ్య మృతి చెందడం బాధాకరం

### దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

### సిద్దయ్య అంత్యక్రియల ఖర్చులకు స్థానిక నాయకుల ద్వారా 25 వేల రూపాయలు అందించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 26 సూర్య న్యూస్** మండలం లో చిట్టేచర్ల పంచాయతీ పరిధిలోని దాసరిగూడం కి చెందిన సిద్దయ్య ఏనుగుల దాడిలో మృతి చెందడం బాధాకరమని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. శనివారం జరిగిన సిద్దయ్య అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలను స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వారాకుటుంబ సభ్యులకు అందించారు. సిద్దయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్ట పరిహారాన్ని త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానిఆదేశించారు. శేషాచల అటవీ ప్రాంతంలోని రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని ఏనుగుల సంచారం ఉంటే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే రైతులకు తెలియజేశారు. ఇలాంటి విషయాలలో అటవీశాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, త్వరితగతిన స్పందించాలని అటవీ శాఖ అధికారులనుఆదేశించారు.

### కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ బి జె పి


## నిరసన తెలుపుతూ కొవ్వొత్తుల ర్యాలీ

**కొత్తపేట ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొత్తపేట నియోజకవర్గం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో జొన్నాడ గ్రామంలో కొత్తూరు సెంటర్లో నిరసన చేపట్టారు. బిజెపి పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు చేపట్టిన నిరసన లలో భాగంగా కొత్తపేట నియోజకవర్గ ఆలమూరు బిజెపిపార్టీ మండల అధ్యక్షులు సుంకర శ్రీరాములు అధ్యక్షతన నిరసన చేపట్టారు. ముందుగా ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి సంతాపం తెలియజేసి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కుటుంబాలుమృతులఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరు సత్యానందంతెలిపారు.దాడిలో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరారు. దాడి చేసిన వారిని గుర్తించి వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అయినవిల్లి సత్తిబాబు గౌడ్ తెలుగుదేశం పార్టీ నాయకులు గొడవర్తి బాబి జనసేన నాయకులు శ్రీను గకొత్తపేట మండల అధ్యక్షులు సంపద కనకేశ్వర రావు, కె వి కృష్ణారెడ్డి, గంగిరెడ్డి, బోసు బాబు, గొలుసు శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి కట్ట శివ ప్రసాద్, అంజి బాబు, మండల ఉపాధ్యక్షులు పి రాజుగారు రాజు,గంగిరెడ్డి బి, మిద్దె పురుషోత్తం మండలాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## గణిత మేధావి శ్రీనివాసరామానుజన్ వర్ధంతి వేడుకలు

**రాయదుర్గం ఏప్రిల్ 26 సూర్య న్యూస్** స్థానిక కే. టి. యస్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గణితశాస్త్రవిభాగం ఆధ్వర్యంలో భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ వర్ధంతిని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ డా" ఆర్. రఘురామ మూర్తి మాట్లాడుతూ ప్రపంచానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలు మరువలేనివని, ఆయన గణిత సూత్రాల మీద నేటికీ పరిశోధనలు జరుగుతూ సమాజానికి ఉపయోగపడుతున్నాయని ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమములో గణిత శాస్త్ర అధ్యాపకులు డా"యస్ శ్రీనివాసులు, ఎమ్ .గురుమూర్తులు, అధ్యాపకులు బాల నరసింహులు,కె. లక్ష్మీనారాయణ ,జి. సి. వి. ప్రసాద్,జి కోదండ రాములు, బి. దేవదాస్, రఘు ,జి బాబు, సి.దొడ్డ నాగప్ప, లీలావతి, ఆమీర్ హుస్సైన్, పాల్ రాజ్, మల్లి కార్జున మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు

### ప్రతి ఒక్కరూ సి.సి కెమెరాలు తప్పనిసరిగా...తూర్పుగోదావరి జిల్లా ఎస్ పి ఆదేశాల మేరకు..







**రాజమహేంద్రవరం (సిటీ) ఏప్రిల్ 26 సూర్య న్యూస్:**

జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీల నిర్వహణ శనివారం అనగా ఈరోజు జిల్లా వ్యాప్తంగా అసాంఘిక శక్తులను, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకుగాను పోలీసు అధికారులు, సిబ్బంది విస్తృతంగా ఎయిర్ పోర్ట్, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, సినిమా హాళ్లు, రెస్టారెంట్లు, షాపింగ్ వాళ్లు, లాడ్జిలు, జనసంచార ప్రదేశాలలో తనిఖీలు మరియు ముఖ్య ట్రాఫిక్ కూడళ్ల వద్ద వాహనలా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అంతట పోలీసులు ప్రతి ప్రదేశంను మరియు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేసి అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ వారి వివరాలపై ఆరా తీశారు.ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ సి.సి కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు పోలీసు అధికారులు సూచించారు.

### జె.సి.ఫ్యామిలీ అభిమానుల ఆధ్వర్యంలో

## చలివేంద్రం ప్రారంభోత్సవం

**యాడికి ఏప్రిల్ 26 సూర్య న్యూస్** మండల కేంద్రమైన యాడికి లోని గాంధీ విగ్రహం వద్ద జె.సి. ఫ్యామిలీ అభిమానుల ఆధ్వర్యంలో చల్లని త్రాగునీరు (ఫిల్టర్ వాటర్) ప్రయాణికుల సౌకర్యార్థం, పాదచారుల కోసం చల్లని ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆర్డబ్ల్యా ఎస్ డీ.ఈ. రాంగోపాల్ రెడ్డి , క్లాస్ వన్ కాంట్రాక్టర్ హరినాథ్ రెడ్డి, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఈ కార్యక్రమానికి హాజరై ప్రారంభోత్సవం చేసినారు. ఈ కార్యక్రమంలో తె.దే.పా. టౌన్ ప్రెసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, తీరం పురం నీలకంఠ, లియో క్లబ్ విశ్వనాథ్, సుభహాన్, మధురాజ్, బద్దల రాముడు,రామచంద్ర, నరసింహ చౌదరి, గుండా నారాయణస్వామి, బద్దల రాముడు, కూన వెంకటస్వామి,సెల్ పాయింట్ చాంద్ బాషా, కరెంట్ రహమతుల్లా, కూన వెంకటస్వామి, వంకం నాగరాజు, ఫైబర్ చందు, ఫిరోజ్ భాషా, లియో బాబు,లియో కుమారస్వామి, లియో యువరాజ్, లియో నరేష్, వాల్మీకి రవి, వాల్మీకి పాండు, కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి, హాజీ పిరా,సఫారే కుమార్, పల్లా శివ, తదితర తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, జె.సి. అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






## నేడే ఉచిత ఊపిరితిత్తుల, ఛాతి జబ్బుల వైద్య శిబిరం

### స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా

**ధర్మవరం ఏప్రిల్ 26 సూర్య న్యూస్** పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్, సాయిబాబా గుడి వద్ద గల స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఆదివారం ఉదయం పది గంటల నుండి రెండు గంటల వరకు ఉచిత ఊపిరితిత్తుల ఛాతి జబ్బుల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ సోనియా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో ఉచిత వైద్య చికిత్సలతో పాటు మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలర్జీ, దగ్గు, ఆయాసము , ఆస్తమా, క్షయ, నిమోనియా, ఎలర్జీ బ్రాంకైటిష్, ఊపిరితిత్తిలో నీరు, చీము, రక్తము చేరుట, అలర్జీ పరీక్షల ద్వారా కారణములు గుర్తించుట, పల్మనరీ పర్సన్ టెస్ట్ ద్వారా ఊపిరితిత్తుల జబ్బు తీవ్రతను గుర్తించుట, శ్వాస కష్టమైన రోగులకు వెంటిలేటర్, హైఫ్లో ఆక్సిజన్, నెబులైజర్, ఐసీయూ సౌకర్యము కల్పించబడునని తెలిపారు. అన్ని అవసరమైన పరీక్షలకు 50 శాతం రాయతీతో ఈ శిబిరము నిర్వహించుట మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రజలందరూ హాయిగా గాలి పీల్చుకొని స్వేచ్ఛగా జీవించాలన్నదే మా ప్రధాన లక్ష్యము అని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9441069900కు గాని 9441062200కు గాని సంప్రదించాలని తెలిపారు.



### బీటీ రోడ్డు పనులు పరిశీలించిన

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి ఏప్రిల్ 26సూర్య న్యూస్:** మండలం లో యల్లమిల్లి నుండి కె.గోపాలపురం వరకు 14 కిలోమీటర్లు మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. శనివారం సాయంత్రం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అధ్వానంగా ఉన్న రోడ్లన్నీ నిర్మాణం సర్వేయంగా సాగుతుందని ముఖ్యంగా జగ్గంపేట నియోజకవర్గం లో గ్రామీణ రోడ్లన్నీ కూడా నిర్మాణం చేయడం జరుగుతుందని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు చాలా వరకు పూర్తి చేసుకున్నామని రానున్న రోజుల్లో సిమెంట్ డ్రైన్లు కూడా ఏర్పాటు చేసి ప్రజలకు మౌలిక అవసరాలు తీరుస్తామని ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అన్ని రహదారులు పూర్తిస్థాయిలో నిర్మాణం చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, పాలచర్ల సత్యనారాయణ, ఆర్ అండ్ బి ఇంజనీర్లు పాల్గొన్నారు.



## హొళగుంద సచివాలయం-2 భవనం ప్రారంభం

**హొళగుంద ఏప్రిల్ 26 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక సినిమా రోడ్డు వద్ద ఉన్న సచివాలయం -2 భవనాన్ని ఎంపీడీవో విజయా లలిత, జడ్పిటిసి కురువ బుజ్జమ్మ, సర్పంచ్ తనయుడు పంపాపతి, కూటమి నాయకులు డాక్టర్ తిప్పయ్య ,చిదానంద, పంపాపతి, ఎంపీపీ తనయుడు ఈసా, పి ఆర్ ఏ యమునప్ప,పంచాయతీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ తదితరులు నూతన భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం స్థలదాత జంబాపురం బసవ కు చాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సచివాలయం ద్వారా సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సింధువాళ్లం గాదెమ్మ, వైకాపా సీనియర్ నాయకుడు సింధువాళం హనుమప్ప,అడ్లిగి మల్లయ్య, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు మురళీధరాచారి, ముదటమాగి ఇర్ఫాన్, బిజెపి ఉలిగప్ప, తదితరులు పాల్గొన్నారు.






# శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దర్శనం మహాభాగ్యం

## తిరుపతి రాజరాజేశ్వరి ఆలయ స్వాములు

**గుంతకల్లు ఏప్రిల్ 26 సూర్య న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించడం అలాగే తిరుపతి రాజరాజేశ్వరి దేవస్థానం నుండి వచ్చిన స్వాములు శ్రీవాసుదేవ జయశంకర ,శ్రీధర్, తులసి రామ్, స్వాములకు ఆలయ అర్చకులు ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలని దర్శనం అనంతరం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక కుంకుమ అర్చన సేవలు నిర్వహించడం జరిగినది. శ్రీ వాసుదేవ స్వామి మాట్లాడుతూ ఓం నమో నారాయణాయ లక్ష్మీనారాయణ స్వామి దర్శించడం మహాభాగ్యంగా భావిస్తున్నాం స్వామి అమ్మవార్లు విగ్రహాలు ఎంతో తేజస్వంతంగా వచ్చే భక్తులను పలకరిస్తున్నట్లుగా భావన కలుగుతుందన్నారు. సాక్షాత్తు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారు కొలువైన మందిరం అని అన్నారు.తులసి రామ్ స్వామి మాట్లాడుతూ ఎన్నో దేవస్థానాలు వెళ్ళామని ఇంత అద్భుతమైన స్వామి అమ్మవార్ల స్వరూపాలని చూడలేదని శ్రీ లక్ష్మీనారాయణ స్వామిని చూసినవారు జన్మ ధన్యమని ఇక్కడ కాశీ శివలింగం ఉండడం,రాశులు, నక్షత్రాలు, బంగారు బల్లి ,వెండి బల్లి,ప్రసన్నాంజనేయ స్వామి పరశురామ స్వామి ఉండడం సుందరమైన అపురూప శిల్పకళ తో ఉండడం విశేషం అన్నారు. జయశంకర్ స్వామి మాట్లాడుతూ ఆలయ నిర్మాణంలోనే నిత్య అన్నదానం చేస్తున్నారని ఎక్కడ మేము చూడలేదని ఇక్కడ చూడడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తలారి పరుశురాముడు మాట్లాడుతూ స్వాములకు ధన్యవాదాలు తెలియజేస్తూ 29%-04-%25 మంగళవారం ఉ.9 గం.లకు దశావతారాల్లో ఆరవ అవతారమైన శ్రీ పరుశురామస్వామి జయంతి పంచామృత అభిషేకాలు మరియు విశేష పూజలు ఉంటాయని 30.04.25 బుధవారం ఉ.10 గం.లకు శ్రీ లక్ష్మీదేవి అమ్మ వారికి విశేషాలంకరణ మహిళలచే కుంకుమార్చన ప్రత్యేక పూజలు ఉంటాయని పట్టణ పల్లె ప్రజలందరూ పాల్గొని స్వామి అమ్మవారు ఆశీస్సులు పొందాలని తీర్థ అన్న ప్రసాదాలు తీసుకొని వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్ ,మల్లికార్జున స్వామి, శివ, రత్న, మురళి ,అయ్యప్ప, నాగభూషణం తదితరులు పాల్గొనడం జరిగింది.





# యన్. ఓ. సి తీసుకోండి

చౌడేపల్లి ఏప్రిల్ 26 సూర్య న్యూస్ : ఇంటి రుణం తీర్చేశారా? వాహన రుణం పూర్తయ్యిందా? వ్యక్తిగత రుణాన్ని వదిలించుకు న్నారా? మరి బ్యాంకు/ఆర్థిక సంస్థ నుంచి నిర భ్యంతర పత్రం (ఎన్ఓసీ) తీసుకున్నారా? లేకపోతే వెంటనే దాని కోసం దరఖాస్తు చేయండి. అప్పు తీర్చడంతోనే మన పని అయిపోదు. ఆ తర్వాత మనం తీసుకోవాల్సిన పత్రాలు కొన్ని ఉంటాయి. ఇందులో ముఖ్యమైనది ఎన్ఓసీ. ఇల్లు లేదా కారుపై రుణం తీసుకున్నప్పుడు దాని పూర్తి హక్కుదారు మనం కాదనే సంగతి తెలిసిందే. బ్యాంకు/ఆర్థిక సంస్థకే దానిపై హక్కులు ఉంటాయి. వాటిని కాదని మనం ఏ లావాదేవీలూ, యాజమాన్య బదిలీ చేయలేం. అప్పు తీర్చిన తర్వాత దాని తాక ట్టులో ఉన్న స్థిరాస్తి, వాహనంలాంటి వాటిపై వాటికి ఎలాంటి హక్కూ ఉండదు. కానీ, ఈ విషయంలో మన జాగ్రత్తలో మనం ఉండాలి.ఉదాహరణకు మీరు ఒక బ్యాంకు నుంచి వాహన రుణం తీసుకున్నారు. అప్పు పూర్తిగా చెల్లించిన తర్వాత బ్యాంకు మీకు ఎన్ఓసీ ఇవ్వాల్సిందే. అప్పుడే మీ రుణం ముగిసినట్లు.వాహనంపై ఎలాంటి ఆర్థిక బాధ్యతా లేదని ఇది ధ్రువీకరిస్తుంది.ఎన్ఓసీ ఒక అధికారిక పత్రంగా పనిచేస్తుంది. ఆ ఆస్తిపై లావాదేవీలు చేసుకునేందుకు అర్హతనిస్తుంది.రుణం తీసుకున్న వ్యక్తులు అప్పు పూర్తిగా చెల్లించినట్లు ధ్రువీకరిస్తుంది. యాజమాన్య హక్కులు ఎవరికున్నాయో స్పష్టంగా చెబుతుంది.స్థిరాస్తిపై ఎలాంటి చట్టపరమైన లేదా ఆర్థిక బాధ్యతలు లేవని నిర్ధారించేందుకూ ఎన్ఓసీ సహా యపడుతుంది.వాహనాన్ని మరొకరికి పేరు మీదకు బదిలీ చేయాలంటే కచ్చితంగా బ్యాంకు/ ఆర్థిక సంస్థ నుంచి ఎన్ఓసీ అవసరం అవుతుంది.మీరు రుణం తీర్చిన తర్వాత ఎలాంటి బాకీ లేదని పేర్కొంటూ నో డ్యూస్ సర్టిఫికెట్, నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సిందిగా బ్యాంకుకు దరఖాస్తు చేయండి. మీ అభ్యర్థనను బ్యాంకులు పరిశీలించి, అవసరమైన పత్రాలను ఇస్తాయి. ఎన్ఓసీ లేకపోతే.. ఆస్తుల బదిలీ సమయంలో కొన్నిసార్లు చట్టపరమైన సమస్యలు తలెత్తవచ్చు. కాబట్టి, రుణాన్ని తీర్చేస్తే.. వీలైనంత తొందరగా మీ బ్యాంకు నుంచి దానికి సంబంధించిన ఎన్ఓసీ తీసుకోవడం మర్చిపోవద్దు అని సెంటర్ ఫర్ అక్ష్ అండ్ రైట్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు ఉత్తరది గీత ఒక ప్రకటన లో తెల్పారు.

# ఫైబర్ నేరగాల పట్ల... అప్రమత్తంగా ఉండండి

**జిల్లాలకు అలవాటుపడి భవిష్యత్తును పాడు చేసుకోవద్దు**

**డబ్బులు ఎవరికీ ఊరికే రావు.. ఈ విషయాన్ని యువత గ్రహించాలి**

**ఇన్వెస్ట్మెంట్ పేరుతో సైబర్ నేరాలకు పాల్పడే ముఠా అరెస్ట్**


**సుమారుగా రూ.39,00,000/- రూపాయలను సీజ్ చేసిన పోలీసులు**






నెల్లూరు ఏప్రిల్ 26 సూర్య న్యూస్ ప్రపంచంలో ఎవరికైనా ఏమీ ఊరికినే రావు.. ఎవరూ ఊరికే ఇవ్వరు అనే విషయం గ్రహించి, అందరూ అప్రమత్తంగా ఉండాలి అని నెల్లూరు జిల్లా యస్.పి. జి కృష్ణ కాంత్ అన్నారు. సైబర్ నేరగాల భరతం పట్టిన ఆయన శనివారం నెల్లూరు జిల్లాలోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టుబడిన సైబర్ నేరగాల గురించి ఆయన మీడియాకు వివరించారు.ఇన్వెస్ట్మెంట్ పేరుతో అదనపు ఆదాయం ఆర్జించుమంటూ ఆశ చూపి,ఆన్ లైన్ లో నగదు పెడితే 10 నుండి 15% ఆదాయం సంపాదించవచ్చని, ట్రేడింగ్ చేసే వారినే లక్ష్యంగా చేసుకొని కొత్త పంథాలో నేరాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.తక్కువ సమయంలో సులువుగా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశను సైబర్ నేరగాళ్లు అస్త్రంగా ఎంచుకుంటున్నారు. సైబర్ నేరగాళ్లు రూపొందించిన వెబ్ సైట్ లలో కొంత అమౌంట్ పెట్టక లాభాలు వస్తున్నట్లు ఎర వేసి, అధిక మొత్తంలో పెట్టుబడి పెట్టించి, ఆ నగదు అకౌంట్ లో కనబడతాయి కానీ మీ ఖాతాలో జమకావు అని అమాయక ప్రజలే లక్ష్యంగా వల వేస్తున్న ముద్దాయిలు.. దోచేస్తున్న సైబర్ నేరగాళ్లు లను నెల్లూరు జిల్లా పోలీసులు ఛేదించారు .జల్సాలకు అలవాటుపడ్డ యువత ముద్దాయిలుగా మారుతున్నారన్నారు. నెల్లూరు నగరంలోని మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, జిల్లా యస్.పి. ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టిన చిన్నబజార్ పోలీసులు,త్వరగా లాగితే డొంక కదిలినట్లు చిన్నబజార్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూపీ లాగి జల్లెడ పట్టి ముద్దాయిలను అరెస్ట్ చేశారన్నారు. నకిలీ ఆధార్ మరియు పాన్ కార్డులను సృష్టించి, బ్యాంక్ అకౌంట్ లను ఓపెన్ చేసి, సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. తొలుత బయోమెట్రిక్ ధృవీకరణ అవసరం లేని రోడ్ సైడ్ సేల్ పాయింట్ల నుండి డీ. వైకేసీ ద్వారా సిమ్ కార్డులను పొందుతారు అని తదుపరి అకౌంట్ కు సిమ్ కార్డును లింక్ చేస్తారు అని తెలిపారు. ఆలా చేసిన వారిలో గోగారం, హేమంత్ కుమార్, క్లైరాస్,నాగారం,రాజస్థాన్ రాష్ట్రానికి సంబంధించి రామారావు, రామిశెట్టి వీరస్వామి వివి మరి కొంతమంది నీ అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన ముద్దాయిలపై %జతి.బీ.టీ. 64/2025 ఖ/ం 318(4), 338, 336 (3), 340(2), బీ/ఒ 61 (2) బీఎన్ ఖఙం వాఙఖ 66(ఙ)% టీఙ% బ టి యాక్ట్ , 2008 లో చిన్న బజార్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వద్ద నుండి సుమారు 2.46 కోట్లు బాధితుల నగదు కాజేసినట్లు ఇప్పటి వరకు చేసిన దర్యాప్తులో వెలుగులోకి వచ్చినట్లు వెల్లడించారు. వీరి వద్ద నుండి స్వాధీనపరచుకున్న 2 లక్షల నగదు, 29 స్మార్ట్‌ఫోన్లు, 21 కీప్యాడ్ ఫోన్లు, 57 ఏటీఎం కార్డులు, ఒక వైఫై రౌటర్ ఒక ప్రింటర్, ఒక కార్డ్ కటింగ్ మెషిన్, ఒక లామినేషన్ మెషిన్, ల్యాప్‌టాప్,ఒక ఇన్ కార్డులు, సిమ్ కార్డులు, డైరీలు, ఆధార్ కార్డులు మరియు ముద్దాయిల యొక్క బ్యాంకు అకౌంట్ లలో సుమారుగా రూ.39,00,000/- లను ఫ్రీజ్ చేయమని తెలిపారు.మోసం జరిగిన వెంటనే %ఖ్టిజు:://ఎఐఏబీఏతీఖఏఏ.ప్మత్తీఙ.జఅ%/ కు లేదా 1930 లేదా దగ్గరలోని పోలీస్ వారికి ఫిర్యాదు చేయాలని కోరారు.చాకచక్యంగా ముద్దాయిలను అరెస్ట్ చేసిన చిన్నబజార్ మరియు సైబర్ పోలీసు సిబ్బంది, అధికారులను అభినందించారు. ముద్దాయిలు ఇప్పటి వరకూ 236 బ్యాంక్ అక్కౌంట్స్ ను ఫేక్ ఐ డి లతో అక్కౌంట్స్ ఓపెన్ చేసినారు. 236 బ్యాంక్ అక్కౌంట్స్ లో 36 అక్కౌంట్స్ మీద 436 కంప్లైంట్స్ ఎన్సీఆర్పీ పోర్టల్ లో రైస్ చేయడం జరిగినది చెప్పారు. ఈ కేసును ఛేదించుటలో ప్రతిభ కనబరిచిన చిన్నబజార్ సీఐ చిట్టెం కోటేశ్వరరావు మరియు సైబర్ క్రైమ్ సీఐ శ్రీ వెంకటేశ్వర్లు, ఎస్ ఐ ఎ అయ్యప్ప ఏఎస్ఐజి శ్రీహరి హెడ్ కానిస్టేబుల్ జె సురేష్ బాబు నల్లుల్ పోలీస్ కానిస్టేబుల్ ఎం సుబ్బారావు శ్యామ్ అశోక్ వర్ధన్ ఎస్ కె రియాజుద్దీన్, ఎస్ కే అప్సర్ హెచ్ జి రామలింగయ్య రెడ్డి మరియు టెక్నికల్ స్టాఫ్ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి సైబర్ వింగ్ పోలీస్ కానిస్టేబుల్ కిషోర్, శ్రీరామ్, కిషోర్ లకు జిల్లా ఎస్పీ రివార్డులు అందజేశారు.

## ఆంధ్రాషుగర్స్ జే ఎం డి పెండ్యాల అచ్చిబాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ



రాజమహేంద్రవరం/ కొవ్వూరు ఏప్రిల్ 26సూర్య న్యూస్: కొవ్వూరు టౌన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకులు, ఆంధ్రాషుగర్స్ జే ఎం డి పెండ్యాల అచ్చిబాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాబడిన చెక్కును అందజేశారు. ఈ నేపథ్యంలో టిడిపి నాయకులు సూచనలు మేరకు ఈరోజు రూ. 9,31,761/- లు విలువ గల చెక్కులను 1. అనిమిల్లి రాజేంద్ర ప్రసాద్ కుటుంబ సభ్యులకు రూ. 1,66,995/-, గొర్లి మంజు భార్గవి రూ. 1,20,000/-, గరగ నాగవెంకట త్రిమూర్తి కుటుంబ సభ్యులకు రూ. 1,82,366/-, నేమాలపు సూకరాట్నం రూ. 20,000/-, కాలా రామకృష్ణ రూ. 95,166/-, 6. నరకుల నాగమ మణి ప్రకాష్ రూ. 31,377/-, బందారు శ్రీగౌరి రూ. 2,18,887/-, బొల్ల శ్రీనివాస్ రూ. 71,804/-, పెద్దాడ సత్యనారాయణ రూ. 25,166/-లను సీ ఎం ఆర్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టూమెన్ కమిటీ సభ్యులు, కూటమి నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు.

# శెట్టిబలిజిపేటలో మూడు తాటాకులు ఇల్లులు దగ్ధం

**అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం:శాసనసభ్యులు బత్తుల బలరాం**







తూర్పుగోదావరి /రాజానగరం ఏప్రిల్ 26సూర్య న్యూస్: కోరుకొండ,పశ్చిమ గానుగూడెం గ్రామం శెట్టిబలిజిపేటలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో మూడు తాటాకుల ఇల్లులు దగ్ధం అయ్యాయి స్థానిక నాయకుల ద్వారా తెలుసుకుని ఘటన స్థలానికి చేరుకుని బాధితులు టేకుమూడి మహాలక్ష్మి వారి ఇంట్లో ముగ్గురు వికలాంగులు వారిని వసం నాగు ,వసం శ్రీనుని అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను పరామర్శించి ఘటన స్థలాన్ని పరిశీలించి అలాగే పక్కనే అద్దెకుంటున్న వారి ద్విచక్ర వాహనం మంటలకు పూర్తిగా దగ్ధమైంది వారికి ఆర్థిక సహాయం ప్రభుత్వం తరఫునుంచి నష్టపరిహారాన్ని అలానే బాధితులు ఇల్లు నిర్మించడానికి ఇంటి లోను ఇస్తామని భరోసా కల్పించి ఒక్కొక్క కుటుంబానికి 10వేల చొప్పున 40 వేల రూపాయలు ఘటన స్థలంలోనే అందించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రదాడికి నిరసనగా... జర్నలిస్టుల కొవ్వొత్తుల ప్రదర్శన



నెల్లూరు ఏప్రిల్ 25 సూర్య న్యూస్ కాశ్మీర్ ఉగ్రవాద దాడికి నిరసనగా నెల్లూరు జర్నలిస్టులు స్థానిక గాంధీ బొమ్మ వద్ద శనివారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గాం పర్యటకుల పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. భారతదేశంలో శాంతిని కాంక్షిస్తుందని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అందుకు తగ్గ విధంగా బదిలిస్తుందని వారన్నారు. ఉగ్రవాదులు విచక్షణారహితంగా అమాయకులైన పర్యాటకులను చంపడం మానవత్వానికి తీరని మచ్చని వారు పేర్కొన్నారు. ప్రభుత్వాలు తీసుకునే ఏ నిర్ణయానికైనా జర్నలిస్టుల పూర్తి మద్దతు ఉంటుందని వారన్నారు. దాడి చేసిన టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు.టెర్రరిస్టు దాడిలో చనిపోయిన మృతులకు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి ఏ జయ ప్రకాష్, నెల్లూరు జిల్లా కోశాధికారి గడ్డం హనోక్, సామ్నా జిల్లా గౌరవ అధ్యక్షులు పురుషోత్తం బాబు, జిల్లా అధ్యక్షులు వేలూరు సుబ్బారావు, రెడ్డి, ప్రధాన కార్యదర్శి చక్రం దినేష్ కుమార్, కోశాధికారి సునీల్ గవాస్కర్, సహాయ కార్యదర్శి ఎనోష్ మస్తానయ్య, కార్యవర్గ సభ్యులు అక్మల్, సీనియర్ పాత్రికేయులు సింహపురి వాయిస్ ఎడిటర్ హుమాయూన్, వెంకటరాజు, నెల్లూరు వాసులు సునీల్, విజయ్ కుమార్ రెడ్డి,ఎస్ కే అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి కార్మికులకు జీతాలు ఇవ్వాలి

**మల్లికార్జున సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు**



రాయదుర్గం ఏప్రిల్ 26 సూర్య న్యూస్ శ్రీరామ్ రెడ్డి త్రాగునీటి కార్మికులకు ఐదు నెలల నుంచి జీతాలు అందించలేని రాష్ట్ర ప్రభుత్వ డి.హీరేహాళ్ మండలం గోడిసెలపల్లి గ్రామంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి శ్రీరాంరెడ్డి త్రాగునీటి సప్లై కార్మికులు పోస్ట్ ఆఫీస్ ద్వారా ఉత్తర్వులు రాసి నారా చంద్రబాబునాయుడు గారికి చేరే విధంగా పోస్ట్ బాక్సు లో పోస్టులు వేయడం జరిగింది శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి శ్రీరాంరెడ్డి కార్మికులు గత 20 రోజులుగా సమ్మెలో ఉన్నారు తక్షణమే నిధులు విడుదల చేసి వాళ్లకి ఆరు నెలల జీతాలు 30 నెలలు పిఎఫ్ పెండింగ్ ఉండడం వల్ల సమ్మె లో ఉన్నారు వాళ్లకు తక్షణమే నిధులు విడుదల చేసి ప్రజలకు ఉచితంగా నీళ్లు అందించాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అర్గనైజర్ అశోక్ విశ్వనాథ్ అమాలి యూనియన్ లీడర్ వరదప్ప శంకర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఫిల్టర్ బెడ్‌ను శుభ్రపరచండి





హొళగుంద ఏప్రిల్ 26 సూర్య న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఉన్న తాగునీటి ఫిల్టర్ బెడ్ ను శుభ్రపరచాలని తెదేపా సీనియర్ నాయకులు దిడ్డీ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన స్థానిక ఫిల్టర్ బెడ్ నందు పేరుకుపోయిన పాచిని మరియు నీటి నుండి వస్తున్న దుర్వాసనను చూపుతూ ఇలాంటి నీరు ప్రజలకు సరఫరా చేస్తే రోగాల బారిన పడటం ఖాయమని అన్నారు. అలాగే స్థానిక ఫిల్టర్ బెడ్ పక్కనే ఉన్న మార్గముడికి వెళ్లే పైపులైను వాలు లీకేజీని సైతం మరమ్మతులు చేపట్టి నీటి దుర్వినియోగాన్ని అరికట్టాలన్నారు. అలాగే మండల కేంద్రానికి అదనంగా మరొక నీటి ట్యాంకులు ఏర్పాటు చేసి వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

## హిందూపురం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ



హిందూపురం ఏప్రిల్ 26సూర్య న్యూస్ స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ను అనంతపురం డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్ శనివారం ఆకస్మికంగా హిందూపూర్ ఎక్సైజ్ స్టేషన్ ను తనిఖీ నిర్వహించడమైనది. స్టేషన్ లొ రికార్డు లను పరిశీలించి పెండింగ్ ఉన్న కేసులను, మద్యం అక్రమ రవాణా కేసులలో పట్టుబడిన వాహనాలు త్వరగా క్లియర్ చేయాలనీ, కల్లు దుకాణాల నుండి కల్లు శాంపిల్స్ సేకరించి చిత్తూరు కెమికల్ ల్యాబ్ కు పంపించాలని, కల్తీ అరికట్టేలా కల్లు అమ్మకదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని, కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా దారుల మీద కేసులు నమోదు చేసి, పాత ముద్దాయిలను మరియు అనుమానితులను బైండోవర్ చేయాలని, రెండు అంతకుమించి ఒక వ్యక్తి మీద కేసులు నమోదైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని పేర్కొన్నారు. తదనంతరం హిందూపూర్ మండలం తూముకుంట చెక్ పోస్ట్ ను తనిఖీ నిర్వహించి సదరు సిబ్బందికి అంతర్ రాష్ట్ర సరిహద్దు లోకి వచ్చే వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించాలని, అక్రమ మద్యం రవాణాకు అడ్డుకట్ట వేయాలని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమం లొ ఎస్ ఐ లు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రదాడికి నిరసనగా... కొవ్వొత్తుల ప్రదర్శన

**పాల్గొన్న బాగోలు కూటమి నాయకులు**



నెల్లూరు ఏప్రిల్ 25 సూర్య న్యూస్ కాశ్మీర్ ఉగ్రవాద దాడికి నిరసనగా బాగోలు కూటమి నాయకులు స్థానిక బిజెపి కార్యాలయం నుండి టిడిపి కార్యాలయం వరకు శనివారం కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్ పహల్గాం పర్యటకుల పై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని అన్నారు. భారతదేశంలో శాంతిని కాంక్షిస్తుందని ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అందుకు తగ్గ విధంగా బదిలిస్తుందని వారన్నారు. ఉగ్రవాదులు విచక్షణారహితంగా అమాయకులైన పర్యాటకులను చంపడం మానవత్వానికి తీరని మచ్చని వారు పేర్కొన్నారు. ప్రభుత్వాలు తీసుకునే ఏ నిర్ణయానికైనా కూటమి నాయకులు పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. దాడి చేసిన టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు.టెర్రరిస్టు దాడిలో చనిపోయిన మృతులకు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బిజెపి నాయకులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాల్లో ఈకేవైసీ సేవలు

**గడువు ముగియనున్న రేషన్ కార్డ్ ఈకేవైసీ**



రెంటచింతల ఏప్రిల్ 26 సూర్య న్యూస్ : మండలంలోని రేషన్ కార్డు కలిగిన పౌరులు ఈనెల 30వ తేదీ లోపు ఈకేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని తహశీల్దార్ మేరీ కనకం శనివారం ఆదేశించారు. ఈ ప్రక్రియ పూర్తిచేయకపోతే, రేషన్ సరుకుల పంపిణీ నిలిపివేయబడే అవకాశం ఉందని హెచ్చరించారు. రేషన్ కార్డు ధారులు ఈకేవైసీ కోసం గ్రామ సచివాలయాల్లో, రేషన్ డీలర్ల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయబడ్డాయి. ఈ అవకాశం వినియోగించుకొని, నిర్దిష్ట సమయంలో ఈకేవైసీ పూర్తి చేయాలని అధికారులు సూచించారు. ఈకేవైసీ ప్రక్రియ ద్వారా రేషన్ కార్డు ధారుల వివరాలు ఆధార్ తో అనుసంధానం చేయబడతాయి, తద్వారా నకిలీ కార్డుల నివారణకు సహాయపడుతుంది. అయితే, ఈ ప్రక్రియ పూర్తి చేయకపోతే, రేషన్ సరుకుల పంపిణీ నిలిపివేయబడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.రేషన్ కార్డు కలిగిన పౌరులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ఈనెల 30వ తేదీ లోపు ఈకేవైసీ పూర్తి చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హొళగుంద ఆట మైదానంపై నిజంగా

# అధికారుల ఆంక్షలు ఉన్నాయా... లేదా హెచ్‌ఎం ఆంక్షలా

హొలగుంద ఏప్రిల్ 26 సూర్య న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆట మైదానంపై వేసవికాలంలో క్రీడాకారులు ఆట మైదానాన్ని ఉపయోగించుకోకూడదన్న ఆంక్షలు నిజంగా ఉన్నతాధికారులు ఇచ్చిన ఆంక్షలా...లేదా స్థానిక హెచ్ఎం ఇచ్చిన ప్రత్యేక ఆంక్షలా అంటూ స్థానికంగా ఉన్న పూర్వ విద్యార్థులు మరియు గ్రామంలోని యువకులు ఆట మైదానంపై ఆంక్షలు విధించడం పట్ల సర్వత్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్థానిక హెచ్ఎం నజీర్ అహ్మద్ ఓ సోషల్ మీడియా మాధ్యమం ద్వారా వేసవికాలంలో ఆట మైదానాన్ని కేవలం ఉదయం 5 గంటల నుండి 8 గంటల వరకు, మరియు సాయంత్రం నాలుగున్నర గంటల నుండి ఏడు గంటల వరకు మాత్రమే ఉపయోగించుకోవాలని ప్రత్యేకంగా సోషల్మీడియా మాధ్యమంగా గ్రూపులో సమాచారాన్ని పంపడంతో స్థానికులంతా దీనిపై మండిపడుతున్నారు. ఎక్కడ లేని విధంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మాత్రమే ప్రత్యేకంగా ఇలాంటి ఆంక్షలు విధించడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ఆదోని పట్టణం నడిబొడ్డులో ఉన్న మున్సిపల్ పాఠశాల మైదానం, ఆర్ట్స్ కళాశాల మైదానం లో కూడా ఇలాంటి ఆంక్షలు లేవని అయితే వేసవిలో స్థానిక ఆట




మైదానం నందు వేసవిని ఉద్దేశించి సొంత గ్రామాలకు వచ్చిన విద్యార్థులు బంధువుల పిల్లలు ఆడుకోవటానికి ఎంతో అనువుగా ఈ ఆట మైదానం ఉపయోగపడుతుందని, అయితే దీనిపై హెచ్ ఎం ప్రత్యేకంగా ఇలాంటి ఆంక్షలు విధించడం పట్ల యువకులు క్రీడాకారులు ఎప్పుడూ లేనివిధంగా ఇలాంటి ఆలోచన విధిస్తే ఎలా అంటూ వాపోతున్నారు. ఇప్పటికైనా స్థాని కులు యువకులు క్రీడాకారులను దృష్టిలో ఉంచుకొని ఆట మైదానం పై ఆంక్షలు ఎత్తివేయాలని వారు కోరారు.